16/7/56


Reg. No. Estd 1925
GOLKONDA PATRIKA
HYDERABAD. Dn.

సంపుటి 9 : సంచిక 187
పేజీలు 4 : వెల 0-1-0
హైదరాబాద్ : సోమవారం
16-7-1956

తెలంగాణా జాతీయ దినపత్రిక

# గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ.



100354



అడ్రసు మార్పు

మా ఖాతాదారులకు మరియు అభిమానులకు తెలియచేయునదేమనగా మా బట్టల దుకాణము ఇది వరలో వున్న మెయిన్ రోడ్డు (బజారులోనే) మెసర్స్ జయప్రకాష్ మెడికల్ స్టోర్సు ప్రక్కకు మార్చనైనది.

పాల వెంకటనర్సయ్య, బట్టల వర్తకులు.
మెయిన్ రోడ్, వరంగల్


# దేశంలోని వివిధప్రాంతాల అభివృద్ధిలో వ్యత్యాసం ప్రమాదకరం

## సికింద్రాబాద్‌లో రిక్షాల నడుపుకోనివ్వాలి

### సముచిత నిర్ణయాన్ని తీసుకొని వేలాది మందికి జీవనాధారాన్ని చూపాలని విజ్ఞప్తి

హైద్రాబాద్, జులై 15

హైద్రాబాద్ రిక్షాడ్రైవర్లయూనియన్ ప్రధాన కార్యదర్శి జి. వెంకటస్వామి ఈ దిగువ పత్రికా ప్రకటన చేస్తున్నారు:-

హైద్రాబాద్, సికింద్రాబాద్ నగరములందు మునిసిపల్ ఎన్నికలు విజయవంతంగా ముగిసినవి. క్రొత్తగా ఎన్నికయిన కార్పొరేటర్లకు నాభినందనలు. వీరికి రిక్షాడ్రైవర్ల పక్షమున వారి ఇబ్బందుల ఆలకించవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఇంతవరకు సికింద్రాబాద్‌లో రిక్షాలు నడుపుకొనుటకు అనుమతి ఇవ్వబడలేదు. వేలమంది బీదప్రజలకు యీ కాలంలో రిక్షాలు జీవనాధారంగా ఉండుట నిర్వివాదాంశము. ఒక నగరములో రిక్షాలు నడుపబడుతుండగా రెండవ పట్టణములో రిక్షాలు నడుపుకొనుటకు అనుమతివ్వబడకపోవుట ఆశ్చర్యకరమైన విషయము. అక్కడ ఇక్కడ కాంగ్రెస్ పార్టీయే అధికారములో ఉన్నను ఇట్టి విభిన్నమైన విధానముల అవలంబించుట అందరికి చోద్యముగానే కాన్పించుచున్నది. రిక్షాలు బాలా[illegible] ప్రజలకు రాకపోకల సౌకర్యము [illegible]స్తున్నందున బీదవారు [illegible]తరకతి వారు రిక్షాలు సికింద్రాబాద్‌లో నడుపబడవలెననే కోరుకున్నారు. సికింద్రాబాద్ పట్టణములో రిక్షాల నిషేధించుటకు అంతా ఖర్చు పంతులు లేరుకదా? బీదప్రజలే చాలామంది ఉన్నారు. ఆంధ్ర-తెలంగాణాల ఏకీకరణవల్ల ఈ నగరముల జనాభా ఇంకా పెరిగి రవాణా సమస్య క్లిష్టం అగుట నిర్వివాదాంశము. అందువల్ల సికింద్రాబాద్‌లో రిక్షాల నడుపుకొనుటకు అనుమతించుటవల్ల వేలాది బీదప్రజలకు జీవన మార్గాన్ని చూపి అన్నంపెట్టినటులు కాగలదు. అందువల్ల సికింద్రాబాద్ మునిసిపాలిటీకి ఎన్నికయిన నూతన కార్పొరేటర్లు బీదప్రజల సంక్షేమం దృష్ట్యా రిక్షాల ఆ పట్టణంలో నడుపుకొనివ్వాలని నేను కోరుతున్నాను.

## ఆంధ్రలో జనరల్ ఎన్నికలు

### జరుపుట తగునని కె. ఆర్. వీరాస్వామి ప్రకటన

హైద్రాబాద్, జులై 15

హైద్రాబాద్ శాసనసభ్యుడైన షెడ్యూల్డ్ కాస్ట్స్ పార్టీ ప్రధాన కార్యదర్శి, కె.ఆర్. వీరాస్వామి ఎం. ఎల్. ఎ. ఒక ప్రకటనలో ఈమధ్య హైద్రాబాద్ సికింద్రాబాద్ నగరములలో జరిగిన మునిసిపల్ ఎన్నికలందు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మెజారిటీని సంపాదించి ఉన్నందున అది జనరల్ ఎన్నికల గూర్చి భయపడవలసిన అవసరం లేదని రెండు సంవత్సరాల క్రితమే ఆంధ్రలో ఎన్నికలు జరిగినందున అక్కడ ఎన్నికలు అవసరం లేదని, ఒక్క తెలంగాణాలోనే జనరల్ ఎన్నికల జరుప వలసి వచ్చినందుకు ఆంధ్రలో గూడా జనరల్ ఎన్నికల జరుపడం తగునని తెలుపుతున్నారు.

## నాందేడ్‌లో ఆయుర్వేద కాలేజీ

నాందేడ్, జులై 14

నాందేడ్‌లో ఆయుర్వేద కళాశాల తెరువబడుతున్నది. ఇతర ప్రదేశాలనుండి వచ్చే విద్యార్థుల కొరకై హాస్టల్ ఏర్పాటుగూడా ఉండగలదు. హాస్టలుకై నెలకు 35 రూపాయలు విద్యార్థి చెల్లింపవలసి ఉంటుంది. మరాటీ, హిందీలలో బోధన జరుగుతుంది. ఈ నెల 30వ తేదీవరకు అడ్మిషన్‌కై అప్లయి చేయవచ్చును. ఆగస్టు 4వ తేదీన ఇంటర్వ్యూలు జరుగుతవి.

## 24 గంటలలో 60 దుక్కుల వర్షం

### ముజఫర్ నగర్‌లో పడినట్లు ముఖ్యమంత్రి వివరణ

లక్నో, జులై 15

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి డా॥ సంపూర్ణానంద్ నేడిక్కడ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ఈ నెల ప్రారంభంలో 24 గంటలలో 30 అంగుళాల వర్షం పడిన కారణంగా ముజఫర్ నగర్‌లోని నిల్వ కొట్టులలో 26,000 టనుముల ఆహార ధాన్యం, ఎంతో బెల్లము, చక్కెర చెడిపోయినట్లు పేర్కొన్నారు.

ఈ వర్షాల వలన యిండ్లు కూలిపోగా ఐదుగురు ప్రాణాల్ని కోల్పోయారని, 45 వేల మంది నిరాశ్రయులైనారని ముఖ్యమంత్రి అన్నారు.

తూర్పుజిల్లాలలో ఏటా వరదల వలన నష్టం సంభవిస్తున్నదని, ప్రభుత్వము రు. 30 కోట్ల ఖర్చుతో వరద నివారణ పథకాల్ని చేపట్టినదని మంత్రి అన్నారు. అందు నగానికి పైగా పని పూర్తి అయిందికూడ.

## అమెరికాలో ప్రధాని నెహ్రూ పర్యటన

### జనరల్ ఎన్నికలు ముగిసిన తరువాత జరిగే సూచన

బాన్, జులై 15

ప్రధాని నెహ్రూ భారతదేశములో జనరల్ ఎన్నికలు పూర్తి అయిన తరువాత అమెరికా వెడుతారని తెలుస్తున్నది. అప్పటికి అమెరికా అధ్యక్షుని ఎన్నిక పూర్తి కాగలదు.

శ్రీ నెహ్రూ బాన్ నుండి జ్యూరిక్ వెళ్ళి అక్కడి నుండి బెల్‌గ్రేడ్‌కు ప్రయాణమై వెళ్ళుటో, నాసర్‌లతో చర్చలు జరుపుతారు.

ముషీరాబాద్ లేబర్ కాలనీలో ఉండే కాపయ్య అను అతని ఇంట దొంగలు దొరలుకి ఈ మధ్య రు. 250 విలువగల వస్తువుల అపహరించారు.

## కుటీర పరిశ్రమల అభివృద్ధికి మరో రు. 38 లక్షల మంజూరి

న్యూఢిల్లీ, జులై 15

అఖిల భారత ఖాదీ మరియు గ్రామపరిశ్రమల బోర్డుకు కుటీర పరిశ్రమల అభివృద్ధికిగాను భారతప్రభుత్వం రు. 38,67,000కు కొంత ఋణ రూపకంగాను మరికొంత విరాళంగాను మంజూరుచేసింది. ఈ మొత్తం డబ్బును చేతనపవలను బియ్యపు పరిశ్రమల అభివృద్ధికి, చేతికోడను ఎద్దుల సహాయంవల్లను నడుపబడు చక్కెర పరిశ్రమల అభివృద్ధికి ఉపయోగపరచుకొనవలసి ఉంది. చేతనడుపబడు బియ్యపు పరిశ్రమల అభివృద్ధికి రు. 17,64,000 కేటాయించబడినది. ఈ డబ్బును సహకార ఉత్పత్తి సంఘాలకు, సంస్థలకు, రాష్ట్ర సహకార సంఘాలకు అప్పంచబడుతుంది.

ఎడ్లచేతగాని లేక మనిషిచేతగాని నడుపబడు పిండి పరిశ్రమలకు రెండు విరాళాలు రు. 16,655 మరియు రు. 1,63,500 ఇకపోతే రెండు మొత్తాలు అప్పురూపకంగా రు. 76,200 మరియు రు. 50,000 ఇచ్చుటకు కేటాయించబడినది. మొదటి మొత్తాన్ని ఉన్న పరిశ్రమలను కాపుచేసికొనుటకు ఉపయోగించుకొనవచ్చును; రెండవ మొత్తాన్ని నూతన పరిశ్రమలను స్థాపించుటకు వాడుకొనవలసి ఉంటుందని కేంద్ర ప్రభుత్వం అభిప్రాయపడుతుంది.

## మంటల క్రాస్ ప్రతిష్ఠాపన

### న్యాయమూర్తి తీర్పుకు నిరసనగా

వాషింగ్టన్, జులై 15

ఇరువదినాలుగు సంవత్సరాలఎలక్ట్రానిక్స్ వైజ్ఞానిక విద్యార్థినిని అమెరికా సుప్రీమ్‌కోర్టు అధ్యక్షుని భవనముందు మూడుమంటల క్రాస్‌లను పెట్టినందుకుగాను అరెస్టుచేయబడ్డాడు.

అమెరికా సుప్రీమ్‌కోర్టు అధ్యక్షుడు శ్రీఅరిల్ వారెన్ అమెరికాలోవర్ణభేదాలను పాటించడానికి అవకాశంలేదని ఈమధ్యనే తీర్పు ఇచ్చారు. అట్టితీర్పును నిరసనగా ప్రజలను రెచ్చగొట్టుటకు పైఎలక్ట్రానిక్ వైజ్ఞానికవిద్యార్థి న్యాయమూర్తిభవనంముందు మూడుమంటల క్రాస్‌ఉంచాడని కోర్టులో అంగీకరించాడు.

అమెరికాలో ఈనాటికీ కొన్ని విద్యాలయాల్లో, ప్రజా సంస్థల్లో రంగువిభేదాన్ని పాటించడంమామూలుగా జరుగుతూఉంది.

## ధనికులు, బీదల మధ్యఅంతరంకూడ తొలగించబడాలనిబొంబాయిగవర్నర్

### లేకుంటే దేశం చిరకాలం మనలేదని మెహతాబ్ హెచ్చరిక

బొంబాయి, జులై 15

ధనికులకు, బీదలకు మధ్య, దేశంలోని పురోగమించిన మరియు వెనుకబడిన ప్రాంతాలమధ్య వ్యత్యాసం పెరిగిపోతుండటం ప్రమాదకరమని, ఈ వ్యత్యాసాన్ని తొలగించకుంటే దేశం చిరకాలం మనలేదని బొంబాయి గవర్నర్ డా॥ హరేకృష్ణ మెహతాబ్ నేడిక్కడ హెచ్చరించారు.

తన గౌరవార్థం సర్వ జాతీయ సంస్కృతి, కళానమితి ఏర్పాటు చేసిన సన్మాన సభలో దేశ ఆర్థిక వ్యవస్థను పెంపొందించే విషయమై ప్రసంగిస్తున్న డా॥ మెహతాబ్ పురోగమిస్తున్న ప్రదేశాలు (ఉదాహరణకు బొంబాయి నగరం) వెనుకబడిన ప్రాంతాలకంటే అభివృద్ధి చెందుతున్నవనీ, ఫలితంగా ప్రజలలో అసంతృప్తి పెంపొందగలదనీ అన్నారు.

ఈ విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించి, వ్యత్యాసాన్ని తగ్గించడానికి తగు చర్యలు గైకొని గ్రామీణ ప్రాంతాలలో కూడ అదే జీవన స్థాయిని కల్గించాలని గవర్నరు అన్నారు.

దేశ ఆర్థికాభ్యున్నతికి వ్యవసాయం, పరిశ్రమలూకూడ కలసి అభివృద్ధి చెందాలని ఆయనన్నారు. దేశం బలపడేటట్లు ఈ అభివృద్ధి కార్యక్రమం రూపొందించబడాలి. వ్యవసాయాన్ని పారిశ్రామికం చేసి భారతదేశ ఆర్థిక వ్యవస్థను పెంపొందించాలని ఆయనన్నారు.

అమెరికా, రష్యా మున్నగు దేశాలలో వ్యవసాయం, పరిశ్రమలు కూడ అభివృద్ధిచెందినవి. ఇండియాలో కూడ అలాంటిది జరగాలి.

మన ప్లానింగ్‌లో ఎగుమతుల ప్రాధాన్యతను పేర్కొనలేదు. ఎగుమతులు మన దేశానికేగాక, ఇతర దేశాల పరిస్థితులనాలదృష్ట్యా కూడ అవసరం. ఇతరదేశాల అవసరాల్ని ఎలా తీర్చాలనే విషయాన్నికూడ దృష్టిలో ఉంచుకొనాలి" అని ఆయనన్నారు.

వ్యవసాయంతోబాటు గ్రామ పరిశ్రమలు అభివృద్ధిచెందాలని ఆయనన్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థను వ్యావసాయికం నుండి పారిశ్రామికంగా మార్చడానికి అనుగుణంగా గ్రామ పరిశ్రమలు నిర్వహించబడాలని ఆయనన్నారు. గ్రామీణప్రాంతాలలో పారిశ్రామిక ఆర్థిక వ్యవస్థ సాధనకు వ్యవసాయమును పరిశ్రమలతో జతపరచాలి.

గ్రామ పరిశ్రమల ద్వారా పారిశ్రామిక ఆర్థిక వ్యవస్థను పెంపొందించడానికి వస్తువుల ఉత్పత్తి, వినియోగం ఒకే ప్రాంతంలో జరగాలి. ఉత్పత్తి వ్యవసాయంతో జతపరచబడి, వ్యవసాయ పరికరాలు ప్రాంతీయ పరిధిగా ఉత్పత్తి కావాలి.

జపానులోని పరిస్థితులకు ఇక్కడి పరిస్థితులకు చాలవ్యత్యాసం ఉన్నందున జపాన్‌లోవలె యిక్కడ లఘు పరిశ్రమల్ని అభివృద్ధి చేయడం సాధ్యంకాదని గవర్నర్ అన్నారు. "ఇప్పటికన్నా, కొద్ది సంవత్సరాలలో ఇండియా ఆర్థికంగా బలపడగలదు" అని ఆయనన్నారు.

## మళ్ళీ విమాన ప్రమాదం

### నలుగురు వైమానికుల మరణం

లండన్, జులై 15

గ్రాండర్ నుండి జెనీవాకు వెళ్ళవలసిఉన్న ఒక స్విట్జర్లండ్ విమానం టేకిఉదయం మనాస్ నదిలో కూలిపోగా అందున్న వైమానికులు నలుగురూ చనిపోయారు.

కూలిపోయేముందు విమానం మనాస్ విమానాశ్రయంచుట్టూ తిరిగింది. ఆ విమానంలోని వారంతా అమెరికనులే.

## శంకరుని దర్శనార్థం...

అహ్మదాబాద్, జులై 15

తన గొంతును కోసుకొని శివుడికి నైవేద్యం పెట్టబోయిన బజాజి జిజాజి అనే వానిని ఇండియన్ పీనల్‌కోడ్ 309వ సెక్షన్ క్రింద టలజ్ పోలీసులు అరెస్టు చేశారు.

ఈ విధంగా తన గొంతును కోసుకోవడం వలన శివుడు సంతృప్తిచెంది తనకు దర్శనం యివ్వగలడని జిజాజి భావించాడట. అతడు అనియోలు గ్రామంలో మహాదేవ దేవాలయంలో ప్రవేశించి గొంతు కోసుకోబోతుండగా ప్రజలు ఈ విషయాన్ని పసిగట్టి పోలీసులకు తెలిపారు. పోలీసులు అతనిని అరెస్టుచేసి తరువాత జామీనుపై విడుదల చేశారు.

## ప్రపంచ రికార్డు

జిమిన్స్, జులై 15

72 గంటలపాటు ఏకధాటిగా పియానో వాయించి క్రొత్త ప్రపంచ రికార్డును స్థాపించిన 26 సంవత్సరాల డొనాల్డుబర్డు నేడు తన దీక్షను విరమించాడు.

ఈ వాద్య సమయములో అతడు మైమరచినాడు కూడ. దీక్ష పూర్తయేసరికి బాగాఅలసిపోయిఉన్నాడు. తిరిగి యిట్టి పనికి పూనుకోరాదని అతడు ప్రయాణము గైకొన్నాడు.

## వ్యవసాయ ఉప మంత్రి

అరిగె రామస్వామి ఈనెల 18 నుండి 22 జులైవరకు వరంగల్ జిల్లాలో పర్యటింపగలరు.

రెవిన్యూ మంత్రి శ్రీ కె.వి. రంగారెడ్డిగారు నల్లగొండకు జులై 20వ తేదీన ఉదయం 8గంటలకు వెళ్ళి అదేరోజు సాయంత్రం తిరిగి రాగలరు.

## సివిల్ పరిష్కారానికి హింస పాతకాలపు పద్ధతి

### ఈపద్ధతి కొనసాగినంతకాలం యుద్ధనిరోధం సాధ్యంకాదని మురార్జీ

పూనా, జులై 15

"ఒక వివాదాన్ని పరిష్కరించడానికి దౌర్జన్యానికి పూనుకొనడం పాతకాలం పద్ధతి. ఈపద్ధతిని అనుసరించినంతకాలం యుద్ధాన్ని నిరోధించడం సాధ్యంకాదు" అని బొంబాయిముఖ్యమంత్రి శ్రీ మురార్జిదేశాయ్ నేడిక్కడ అన్నారు.

ప్రపంచ విశ్వవిద్యాలయసమితి వారు జూన్ 20 నుండి జులై 15 వరకు యిక్కడ ఏర్పాటుచేసిన అంతర్జాతీయగోష్ఠిలో ప్రసంగిస్తున్న శ్రీ మురార్జీ, శాంతి అహింసా సాంప్రదాయాలు పెంపొందేటట్లు శ్రామికదళంనుండి విశ్వవిద్యాలయదశవరకూ విద్యను ప్రసంచమంతటా నడ్రపుపరచడానికి విద్యాధికారులు కృషి చేయాలని ఆయనన్నారు. ఈకృషి యిబ్బందులతోకూడినదేనని, అయితే దానిని విడనాడక శాంతి, సోదరభావం అందరికీసుఖప్రదమైన జీవితాన్ని కల్గించడానికాను కృషిని కొనసాగించాలని ఆయనన్నారు.

ఆధ్యాత్మిక దేశమైన మన దేశంలోకారవులుగొప్పవారో, పొండవులోశ్రేష్ఠమైనదానికి యుద్ధంఅనివార్యమయింది. అప్పటి సాంప్రదాయం నేటికీకొనసాగుతున్నది. దీనినిమార్చాలించాలి. అది కష్టతరమే అయినా, తప్పక చేయాలి.

పశ్చిమదేశాలు రెండుప్రపంచ యుద్ధాల్ని ప్రారంభించి, యుద్ధం ఎంతినాశనకరమో తెలుసుకొన్నాయి. యుద్ధనివారణ, శాంతిస్థాపనకు కృషి చేయాలి, ఏకప్రపంచ ప్రభుత్వం అసాధ్యంకాదు.

"భారతదేశానికి స్వాతంత్ర్యం రావడం ప్రపంచశాంతికి దోహదం చేయాలి" అని శ్రీమురార్జిఅన్నారు.

## కడపటి వార్తలు

### మార్జా అంకారా చేరిక

అంకారా, జులై 15: పాకిస్తాన్ ప్రెసిడెంట్ జనరల్ ఇస్కందర్ మీర్జా, భార్య, ఆర్థికమంత్రి తదితర అధికారులతో నేడు టర్కీలో 15 రోజుల అధికార పర్యటన నిమిత్తం నడిక్కడికి వచ్చారు. విమానాశ్రయంలో టర్కీ ప్రెసిడెంట్, ప్రధాని ప్రభృతులు స్వాగతమిచ్చారు.

### దౌత్య సంబంధాలు

పారిస్, జులై 15: యుగోస్లేవియా, కాంబోడియా దౌత్య సంబంధాల్ని ఏర్పాటుచేసుకోవడానికి నిర్ణయించుకొన్నట్లు నేడిక్కడ తెలియవచ్చింది.

### సింగపూర్ భవిష్యత్తు

బొంబాయి, జులై 15: సింగపూర్ భవిష్యత్తునియమై తమప్రభుత్వానికీ, బ్రిటిష్ అధికారులకు మధ్య ఈ సంవత్సరాంతంలోగాని, వచ్చే సంవత్సర ప్రారంభంలోగాని తిరిగి చర్చలు జరుగగలవని సింగపూర్ ముఖ్యమంత్రి లిం యూపాంగ్ నేడు బొంబాయిలో ప్రకటించారు. బాంకాక్‌నుండి లండన్ వెడుతూ ఆయన నిక్కడ ఆగారు.

### కాంగ్రెసు పబ్లిసిటీ ఉపసంఘం

కాంగ్రెసు ఎన్నికల ప్రచారికలో చేర్చడానికి కాంగ్రెసు కార్యక్రమాన్ని ప్రచురించడానికి కేంద్రమన్త్రుల సెక్రటేరియట్ గుల్జారీలాల్ నందా, అతుల్‌చంద్, ఫిరోజ్ గాంధి, సైలన్ ఛటర్జీలతో ఒక ఉప సంఘాన్ని కాంగ్రెసు కార్యవర్గం ఏర్పాటుచేసింది.

## ప్యారిస్‌లో నెహ్రూ కార్యక్రమం

### ప్రధాని మోలట్‌తో చర్చలు

ప్యారిస్, జులై 15

మంగళవారంనాడుఒకరోజు అధికార పర్యటన నిమిత్తం యిక్కడికి రానున్న భారత ప్రధాని శ్రీ నెహ్రూకు మిలటరీ గౌరవం యివ్వబడుతుంది.

శ్రీ నెహ్రూ వెంట ఆయన కుమార్తె శ్రీమతి ఇందిరా గాంధి, ఆమె ఇరువురు కుమారులు, భారత విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీరాఘవయ్యర్, నెహ్రూ ముఖ్య కార్యదర్శి శ్రీ మత్తాయ్ తదితర అధికారులు ఉంటారు.

అజ్ఞాతవీరుని గోరీపై పూలమాల ఉంచిన తరువాత శ్రీనెహ్రూ ఫ్రెంచి ప్రధాని మోలట్, విదేశాంగమంత్రి, పీనో, జాతీయ శాసనసభ స్పీకర్ ఆండ్రీ ట్రూమాన్, ఫ్రెంచి - భారత సమితి సభ్యులతో సమావేశాలు జరుపుతారు.

సాయంత్రం భారత రాయబారి కార్యాలయంవద్ద శ్రీ నెహ్రూ గౌరవార్థం విందు జరుగుతుంది. రాత్రి నెహ్రూ, ఇందిరాగాంధీలు భారతరాయబారి కార్యాలయములోను, మిగిలినవారు జ్యూరిస్ హోటల్‌లోను గడుపుతారు.

బుధవారం ఉదయం విమానాశ్రయంలో శ్రీ నెహ్రూ విలేఖరుల సమావేశం జరిపి, వెంటనే యుగోస్లేవియాకు బయలుదేరి వెడుతారు. అక్కడాయన యుగోస్లేవియా అధ్యక్షుడు టిటో, ఈజిప్టు అధ్యక్షుడు నాసర్‌లను కలుస్తారు.

## ఢిల్లీకి చెన్నారెడ్డి, జె. వి. ప్రయాణం

### అధిష్ఠానవర్గంతో సంస్థాగత విషయాలు చర్చించేందుకు

హైద్రాబాద్, జులై 15

కాంగ్రెసుఅధ్యక్షుడు శ్రీ యు. ఎన్. ఢేబర్, కాంగ్రెసు అధిష్ఠాన వర్గనభ్యుల్నికలసి సంస్థాగతవిషయాలను చర్చించేనిమిత్తం ప్రదేశ్ కాంగ్రెసుఅధ్యక్షుడు శ్రీ జె. వి. నర్సింగరావు, వ్యవసాయమంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డిగారలు నేటిరాత్రిరైలులో న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు.

ఆ చర్చలలో పాల్గొనే నిమిత్తం రెవిన్యూమంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డిగారు రేపు విమానంలో ఢిల్లీకి బయలుదేరుతారు.

వాయుకులమంగ్గురూ జులై 20వ తేదీన విమానంలో హైద్రాబాద్‌కు తిరిగివస్తారు.

## జైలునుండి నేరస్థుల పరారి

లాహూర్, జులై 15

ఈమధ్యన లాహూర్ సబ్‌జైలు నుండి అయిదుగురు విచారణలోనున్న నేరస్తులు తప్పించుకొని పెరారీయారు. వీరిలో ఇద్దరు పోలీసులకు పట్టుబడినను, మిగతావారు దొరకలేదు.

# రాజకీయ, సాంఘిక విభేదాలు మైత్రికి అపరోధం కావు

## అమెరికాలో ప్రచురణ ప్రారంభించిన సోవియట్ పత్రికకు సందేశమిస్తూ ప్రధాని బుల్గానిన్ వివరణ

వాషింగ్టన్, జులై 15

సోవియట్ ప్రజలకూ, అమెరికా ప్రజలకూ మధ్య మైత్రి పరిపోషించబడటానికి రాజకీయ, సాంఘిక విభేదాలు అవరోధంకావని తనకు పరిపూర్ణ విశ్వాసం కల్గినట్లు సోవియట్ ప్రధాని మార్షల్ బుల్గానిన్ నేడు వెలువడిన సోవియట్ ఇంగ్లీషు భాషా సచిత్ర పత్రిక "యు.ఎస్.ఎస్.ఆర్." తొలిసంచికకు సందేశాన్నిస్తూ పేర్కొన్నారు.

ఈ పత్రిక సోవియట్ యూనియన్‌లోని జీవితాన్ని అమెరికా ప్రజలకు తెలియజేస్తుందని బుల్గానిన్ అన్నారు. సోవియట్ రష్యాలో "అమెరికా" అనే పత్రిక అమెరికా జీవితంపై సోవియట్ పాఠకులకు సమాచారాన్నిస్తున్నది.

అజ్ఞానం, దురభిమానం వివిధ దేశాలమధ్య స్నేహానుబంధాలు పెంపొందడానికి అవరోధం కల్గిస్తున్నట్లు ఆయనన్నారు. సోవియట్ మరియు అమెరికా ప్రజలు ఒకరి గురించి ఒకరు ఎక్కువగా జ్ఞానాన్ని ప్రోస్తే, ఉభయ ప్రభుత్వాలమధ్య ఒప్పందం కుదురుతుందని 1955 జులైలో ప్రెసిడెంటు ఐసెన్‌హోవర్ జెనీవాలో చేసిన ప్రకటనను మార్షల్ బుల్గానిన్ ఆమోదించారు.

1955 డిసెంబరులో ఉభయ ప్రభుత్వాల ముఖ్య కుదిరిక ఒప్పందం ఫలితంగా అమెరికా "యు. ఎస్. ఎస్. ఆర్." పత్రిక వంపిణీకి, రష్యాలో "అమెరికా" పత్రిక వంపిణీకి అనుజ్ఞ లభించింది. ఈ రెండు పత్రికలూ రాజకీయ విషయాల్ని ప్రస్తావించరాదని అందు ఆమోదించబడింది.

పశ్చిమబీడిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఎఫ్. ఎస్. దేవర్స్ ఐ.పి.ఎస్. ఇంటలిజెన్స్ బ్యూరోలో స్పెషల్‌డ్యూటీపై నియమింపబడుటకై భారత ప్రభుత్వ సర్వీసుకు అప్పగించబడినారు.

14వ తేదీన జరుగవలసి ఉన్న నిజాంఫర్మానా హోల్డర్లకేసువిచారణ హైద్రాబాద్‌నగరజిల్లా మెజిస్ట్రేటు ప్రస్తుతం సెలవులో ఉన్నందువల్ల రేపటికి వాయిదా వేయబడినది.

# దేశంలో వైజ్ఞానిక పరిశోధన సౌకర్యాల అభివృద్ధి

### ద్వితీయ ప్రణాళికక్రింద వైజ్ఞానిక పరిశోధనా సౌకర్యాలను సర్వతోముఖంగా అభివృద్ధిపరచి వివిధ రంగాలలో జాతీయాభివృద్ధికి దోహదం చేయాలని సంకల్పించబడింది.

వైజ్ఞానిక, పారిశ్రామిక పరిశోధనా మండలి అభివృద్ధి కార్యక్రమంకొనసాగుతూ ప్రణాళికలో 20 కోట్లు కేటాయించారు. దీనికితోడు, యూనివర్సిటీ గ్రాంట్ల కమిషను, ఆయా విశ్వవిద్యాలయాలకు పరిశోధనా సౌకర్యాల నిమిత్తమూ, ఉన్నత సాంకేతిక విద్య నిమిత్తమూ మరో 17కోట్లు కేటాయించగలదని అంచనా వేయబడింది.

పాతే, తొలిప్రణాళికక్రింద జాతీయ పరిశోధనాలయాలపరికరాలకొనుగుమనీ, భవనాలకొనుగుమనీ, 5 కోట్లు వెచ్చించబడింది. ఇదేకాలంలో మండలి పరిశోధనా కార్యక్రమాల నిర్వహణ కోసం 7 కోట్లు పైగా ఖర్చుఅయింది.

#### సంప్రదాయం

భారతదేశంలో చిరకాలాగతమైన మహత్తర వైజ్ఞానిక, పరిశోధనా సంప్రదాయాలు అనేకం ఉన్నాయి. వైద్య, గణిత, ఖగోళశాస్త్రాలలో భారతీయ శాస్త్రజ్ఞులు పూర్వం అమూల్యమైన కృషి చేశారు. కాని దురదృష్టవశాత్తు పరాయి పరిపాలనవల్ల మన యీ పూర్వ సంప్రదాయాలు అడుగంటిపోయాయి. వైజ్ఞానిక పరిశోధనా కార్యక్రమాలను పూర్తిగా నిర్లక్ష్యం చేయడము జరిగింది. తత్ఫలితముగా విజ్ఞానం పురోగమించకపోగా, పూర్వార్జిత విజ్ఞాన సంపద చాలవరకు కాలగర్భంలో లీనమైపోయింది. ఇతర దేశాలకంటే ఇండియా ఎంతో వెనుకబడిఉన్నా, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత నుంచి వైజ్ఞానిక, సాంకేతిక రంగాలలో వేగంగా వాటిని అందుకోవలసిన అగత్యం ఏర్పడింది. ఈ స్వల్ప వ్యవధిలోనే పురోగమ అతిశయోక్తి తొలి ప్రణాళికక్రింద పురోగమనం

తొలి ప్రణాళిక క్రింద సాధించిన మన విజయాలలో ముఖ్యముగా పేర్కొనవలసిందేమిటంటే, దేశవ్యాప్తముగా జాతీయ పరిశోధనాలయాల పరంపరను నెలకొల్పడం. దేశము యొక్క పారిశ్రామికాభివృద్ధికి యీ పరిశోధనాలయాలు అపారంగా తోడ్పడతాయనే విషయం ఇప్పుడు సర్వసామాన్యంగా గుర్తించబడింది.

ఇప్పుడు దేశంలో పదార్థ విజ్ఞానం, రసాయన శాస్త్రం, లోహశాస్త్రం, గాజు, సిగాలు, ఆహార, ఇంధన శాస్త్రాలు ఔషధాలు, ఎలెక్ట్రో కెమిస్ట్రీ, యీ అన్ని శాస్త్రాలకూ సంబంధించిన జాతీయ పరిశోధనాలయాలు నెలకొల్పబడ్డాయి. తొలు పరిశ్రమ పరిశోధనా సంఘం. రోడ్డు, భవన నిర్మాణ పరిశోధనాసంస్థలు ఏర్పాటు చేయబడ్డాయి. పిలనీలో ఎలక్ట్రానిక్స్ పరిశోధనాలయం, భావనగర్‌లో లవణ పరిశోధనాలయం ఉన్నాయి. అంతేకాక లక్నోలో ఒక జాతీయ వృక్షశాస్త్ర ఉద్యానవన నిర్మాణ కార్యక్రమంకూడా అమలు జరుపబడుతోంది.

ఇండియాలో 33 విశ్వవిద్యాలయాలలో ఉన్న పరిశోధనాశాఖలూ, పారిశ్రామిక పరిశోధనా మండలి ఆధ్వర్యాన నిర్వహించబడుతున్న జాతీయ పరిశోధనాలయాలూపరంపరకాకుండా, సాంకేతిక పరిశోధనా విభాగంలో 54 సంస్థలూ, 88 పరిశోధనాసంస్థలూ, పరిశోధనా కేంద్రములూ ఉన్నాయి.

వైజ్ఞానిక పరిశోధనను ప్రోత్సహించే వాతావరణం ఒకటిదేశంలో ఏర్పడింది. ఉత్సాహజనకమైన పరిసరాలలో కోరినవిషయాలలో పరిశోధనలుసాగించడానికి విద్యార్థులకిప్పుడు చక్కని అవకాశాలు లభిస్తున్నాయి.

#### అణు పరిశోధన

అణుగర్భ విజ్ఞానంలో ఇండియా ఇటీవల వేగంగా పురోగమించి, యీ శాస్త్రంలో అగ్రగణ్యమైన మొదటి 6 దేశాలలో ఒకటిగా గణనకు వచ్చింది. అణు గర్భంనుండి విద్యుచ్ఛక్తిని తియ్యడం, వ్యవసాయ, పారిశ్రామిక, వైద్య, ఆరోగ్యాది రంగాలలో అణువిజ్ఞానాన్ని శాంతియుతప్రయోజనాలకు వినియోగించుకోవడం- ఇవి లక్ష్యాలుగా యీ పరిశోధనలు కొనసాగించబడుతున్నాయి. 1948లో నెలకొల్పిన అణుశక్తి కమిషన్ కృషి ఫలితంగా, ఇప్పుడు దేశంలో పెద్దఎత్తున పరిశోధనలు, పారిశ్రామిక కార్యకలాపాలు సాగించడానికి వీలవుతోంది.

ఈ శాఖలో అభివృద్ధి కార్యకలాపాలను నిర్వహించేందుకు 1954 లో ప్రత్యేకంగా ఒక అణుశక్తి విభాగము నెలకొల్పబడింది. పరిశోధనా కార్యక్రమాల విషయంలోనూ, వైజ్ఞానిక నిబ్బందిని తర్ఫీదు చేయడము విషయంలోనూ వీరు గణనీయమైన అభివృద్ధిని సాధించారు. ట్రాంబేలో అణుశక్తి సంస్థలో పనిచేసే వైజ్ఞానిక నిబ్బంది 1955లో 200 వరకు ఉన్నారు. కాగా, వీరి సంఖ్య 1959 నాటికి 800 కు పెరుగుతుందని అంచనా వేయబడింది.

ట్రాంబేలోనే ఒక "స్విమ్మింగ్ పూల్ రియాక్టరు" త్వరలో పని ప్రారంభించబోతున్నది. వైద్య, జీవశాస్త్రాలలోనూ, పరిశ్రమలలోను పరిశోధనలకు అవసరమైన "ఐసోటోపు"లను యీ రియాక్టరు ద్వారా ఉత్పత్తిచేస్తారు. కొలంబో ప్రణాళిక కింద ఒక శక్తిమంతమైన రియాక్టర్ను నిర్మించగలందులకై కెనడాతో ఇటీవల ఒక ఒడంబడిక కుదుర్చుకోడం జరిగింది.

నంగల్ ఫ్యాక్టరీలోనూ యింకా ఇతరత్రానూ ఎరువులతోపాటు "భారీ దకాన్ని" ఉత్పత్తి చేయడానికై ప్లాజెన్టులను రూపొందించి అమలు జరుపుతున్నారు. థోరియమ్, యురేనియమ్‌లను ఉత్పత్తి చేయడానికై నర్సీలు, భూమిని తొలవడం, గనులు త్రవ్వడం, ఖనిజం నుండి పరిశుద్ధమైన లోహాన్ని తీయడం మొదలైన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. శుద్ధి కార్యక్రమాలలో నైపుణ్యం సంపాదించి, లోహాల విషయములో స్వయం సమృద్ధి సాధించడానికి కృషి జరుగుతోంది.

#### పరిశోధనలు

ద్వితీయ ప్రణాళిక క్రింద త్వరితంగా పారిశ్రామికాభివృద్ధిని సాధించాలని ఉద్దేశించబడింది. ఇందుకు వీలుగా దేశంలో సమర్థమైన పరిశోధనా సంస్థలను నెలకొల్పడము అత్యావశ్యకం. ద్వితీయ ప్రణాళిక క్రింద ఒకవంక పరిశోధనా సౌకర్యాలను అభివృద్ధిపరుస్తూ, మరొకవంక పరిశోధనా పలితాలను వివిధ రంగాలలో సద్వినియోగపరుచుకోవడము లక్ష్యంగా ఉండాలి. ఆహార సమస్యను, గృహ నిర్మాణ సమస్యను, ఆరోగ్యాది సమస్యలను పరిష్కరించుకోడానికి విజ్ఞానాన్ని తగురీతిగా వినియోగించుకోవాలి. ఈ దృష్టితోనే, వైజ్ఞానిక, పారిశ్రామిక పరిశోధనా మండలికి దైనందిన కార్యక్రమాల నిర్వహణ కవసరమైన డబ్బుతోపాటు, అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు 20 కోట్లు కేటాయించబడింది. 1942 లో యీ మండలి నెలకొల్పబడింది. వివిధ రంగాలలో వైజ్ఞానిక పరిశోధనా కార్యక్రమాలను సమన్వయపరచి, సక్రమంగా కొనసాగించడం యీ మండలి విధి

హైదరాబాదులోని కేంద్ర వైజ్ఞానిక, పారిశ్రామిక పరిశోధనాలయాలను, కలకత్తాలోనివైద్య పరిశోధనాసంస్థను, వైజ్ఞానిక, పారిశ్రామికపరిశోధనా మండలిస్వాధీనపరుచుకుంది. ధన్‌బాద్‌లో ఒక ఖనిజ పరిశోధనా సంస్థ, కలకత్తాలో ఒక కేంద్ర మెకానికల్ ఇంజనీరింగు సంస్థ, ఒక వైజ్ఞానిక, పారిశ్రామిక వస్తు ప్రదర్శనశాల, ఒక బయోకెమికల్ లేబరేటరీ, అస్సాములో ఒక ప్రాంతీయ పరిశోధనాలయం మొదలైనవి నెలకొల్పబడ్డాయి. సాంబర్‌లో ఒక ఉప్పు పరిశోధనాలయం ఏర్పాటు చేయబడుతుంది.

#### విశ్వవిద్యాలయాలు

ద్వితీయ ప్రణాళికక్రింద విశ్వవిద్యాలయాలలో పరిశోధనలు సాగించడానికికూడా విరివిగా సౌకర్యాలు కల్పించబడతాయి. యూనివర్సిటీ గ్రాంట్ల కమిషను, వైజ్ఞానిక, పారిశ్రామిక పరిశోధనామండలి మొదలైన సంస్థలు పరిశోధనా కార్యకరాపాలను సర్వశక్తులా ప్రోత్సహిస్తున్నాయి.

వైజ్ఞానిక పారిశ్రామిక పరిశోధనలను ప్రోత్సహించడానికి యూనివర్సిటీ గ్రాంట్ల కమిషను కొన్ని ప్రతిపాదనలను తయారుచేసి, ద్వితీయ ప్రణాళిక క్రింద యూనివర్సిటీలకు ఇందు నిమిత్తం 17 కోట్లు కేటాయించారు.

గ్రంథాలయాలను, పరిశోధనాలయాలను అభివృద్ధి చేయడానికి కూడా కమిషన్ తోడ్పడుతుంది.

బెంగుళూరులోని భారతీయ వైజ్ఞానిక సంస్థ, బొంబాయిలోని టాటా ప్రాథమిక పరిశోధనా సంస్థ, కలకత్తాలోని అణు విజ్ఞాన సంస్థ, బోసు పరిశోధనా సంస్థవంటి పరిశోధనాలయాలను అభివృద్ధి చేయడానికి కూడా ద్వితీయ ప్రణాళికక్రింద తగు సహాయం చేయబడుతుంది.

#### విజ్ఞాన మందిరాలు

గ్రామీణ ప్రజలలో విజ్ఞాన పిపాసను రేకెత్తించడానికి, "విజ్ఞానమందిరాల"నే పేరిట దేశవ్యాప్తంగా గ్రామీణ విజ్ఞాన పరిశోధనాలయాల పరంపర నెలకొల్పబడుతుంది. ప్రజలకు వైజ్ఞానిక దృక్పథాన్ని అలవడజేయడంలో యీ విజ్ఞాన మందిరాలు అపారంగా తోడ్పడగలవు. కవసేరా (ఢిల్లీ రాష్ట్రం)లో ఒకటి, కలుప పట్టి (మద్రాసు రాష్ట్రం)లో ఒకటి మసౌలీ (ఉత్తర ప్రదేశం)లో ఒకటి విజ్ఞాన మందిరాలు నెలకొల్పబడ్డాయి,

ఈ గ్రామీణ విజ్ఞాన కేంద్రాలు కమ్యూనిటీ ప్రాజెక్టు ప్రాంతాలలో ప్రాజెక్టు నిర్వహణాధికారుల ఆధ్వర్యాన నెలకొల్పబడతాయి. భూసారం, మొక్కలు, ఆరోగ్యం, పారిశుద్ధ్యము మొదలైన వివిధ విషయాలను గురించి వైజ్ఞానిక సమాచారం వీటి ద్వారా ప్రచారం చేయబడుతుంది. ఈ విజ్ఞాన మందిరాలలో పఠన మందిరాలు కూడా ఉంటాయి. అక్కడ కరపత్రాలు చిన్నచిన్న పుస్తకాలు, పోస్టర్లు మొదలైన సాహిత్యం అంతా నికప్తం చేయబడుతుంది. వ్యాధి, క్రిమి కీటకాదులు ప్రదర్శించబడతాయి.

పైన చెప్పినదాన్నిబట్టి ద్వితీయ ప్రణాళికక్రింద బహుముఖంగా వైజ్ఞానిక పరిశోధనా సౌకర్యాలను అభివృద్ధి చేసి, విరివిగా వైజ్ఞానిక సమాచారాన్ని ప్రచారం చేయడానికి సదుపాయాలు కల్పించబడ్డాయని విశదమౌతుంది. జాతియొక్క ఆర్థిక సాంఘికాభివృద్ధికీ, విజ్ఞానాభివృద్ధికీ అవినాభావ సంబంధం ఉండడము వల్ల, యీ కార్యక్రమంయొక్క అవశ్యకతనుగూర్చి ప్రత్యేకించి వివరించ నవసరం లేదు.

---

రాజ్యసభలోని డెమాక్రాటిక్ పార్టీ నాయకుడు వి. కె. ధాగె ఎం. పి. సిమ్లాలో జరిగిన పబ్లిక్ అకౌంట్స్ సమావేశంలో పాల్గొని హైదరాబాదుకు తిరిగివచ్చారు. వీరు ఢిల్లీలో రాష్ట్రాల పునర్నిర్మాణ సెలక్టుకమిటీ సమావేశంలో కూడా పాల్గొన్నారు.

కథానిక:

## "జ్యోతిష్కుడు"

రచన: లింగాల పి. నర్సింహ రావు.

ఆరోజు ఆదివారం- కాలేజీ లేదు. బి. ఎస్‌సి. ఏమీలోచక చైర్‌లో కూర్చుని వీధిలోకి చూస్తున్న విమల కాలక్షేపానికి వీధిపోయే జ్యోతిష్కుణ్ణి పిలిచింది-

"మీకు ఎప్పుడూ బాగా పెద్దపదవులు వచ్చి పెద్దఉద్యోగము చేయాలని వుండిగదూ" అని జ్యోతిష్కుడు అర్థంలేని ప్రశ్న వేశాడు-

"నరే! ఇంకా ....." అంది ఆలోచనలేయుచు విమల-

'ఒక్క విషయం చెప్తా- మీకు కోపం రాకూడదు' జ్యోతిష్కుడు విమల ముఖంలోకి చూస్తూఅన్నాడు.

'మీరు మనసులోని భావాలు దాచేస్తున్నారు- మీరు ఒక వ్యక్తిని ప్రేమిస్తున్నారు- వైకి భావాలు దాస్తున్నారు- అతనుకూడ అంతే- తాము తమవుద్దేశాలను బెల్లడిచెయ్య కపోతే తర్వాత పశ్చాత్తాప పడవలసి వస్తుంది' అన్నాడు-

'నరే నంతోషించాలే ఇక నడు' కొలక్షేపానికి పిలిచినవాడిని వెంటనే వంపబోయింది'చెప్పనీవమ్మా. చివరికేమవుతుంది?' అంది విమల వదిన శారద కొంటెగా-

'అనలే ఆ అమ్మాయికి కోపంగా వుంది- నపోతాలే అమ్మా. ఇదిగో అమ్మాయ్ నేనుచెప్పినమాట మాత్రం నిజం' అంటూ వెళ్ళిపోయాడు జ్యోతిష్కుడు-

విమల ఆలోచించడం మొదలు పెట్టింది. తనా? ఎవర్నో ప్రేమించడమా? బహుశా తనకు తెలియకుండా ఛా. తనకు తెలియకుండా తనేలా ప్రేమిందడం? తనకే నవ్వొస్తోంది.

ఆమె ప్రేమిస్తోందే అనుకుందాం ఎవర్ని? ఎవరో మహానుభావుడు వుండాలిగదా ఎవరా మహానుభావుడు? బహుశా తనుచూస్తున్న వాళ్ళే అయ్యుండాలి. ఎవర్ని? లోజాతను చూస్తుంది?..... పొద్దున్న పాలవాడిని. ఛా. తనకే నవ్వొచ్చింది- ఇంతాపెద్ద బి-ఏ- పదవి పాలవాడినా ప్రేమించడము. ఒకవేళ ఎదురింటిలో యాభైఏళ్ల పరంధామయ్య పక్కింటి నలభైఏళ్లపేరయ్య ఇకమిగిలింది బస్సు స్టాండు దుగ్గర అబ్బో. రోజాలక్ష్మలతుందినిచూస్తుంది- ఎవర్నని జ్ఞాపకంతెచ్చుకోడం

విమల పుర్నాడు యామూలుగా బస్‌స్టాండుకువెళ్ళింది- నడక గా నిన్నటిమాటలు జ్ఞాపకంవచ్చాయి ఇంతలో బస్సువస్తె ఎక్కింది- ఆ బస్సు తరువాత స్టేజీదగ్గరకు తిరిగి వెళ్ళాలి. తెలియకుండానే బస్‌స్టాండుకేసిచూసిందివిమల. ఎంతోమంది అక్కడ నుంచుమనిఉన్నారు- ఇంతలో బస్ అక్కడికివచ్చింది. అందరుయెక్కుతున్నారు- చివరకు నన్నగా పొడుగ్గా, గాగుల్స్‌తలపైహ్యాట్ పెట్టుకున్నతనుకూడ ఎక్కాడు. విమలఒక్కసారిఖాళీగా అమ్మయ్య అంటూ కూర్చుంది- ప్రక్కనున్న ఫ్రెండు ఏమిటి అంది విమల ఏం లేదు ఏంలేదు అంటూ కంగారుపడిపోయింది.

తను ఎంతవద్దనుకున్నా తన కళ్ళు తనకు తెలియకుండా అప్రయత్నంగా అతనికోసంచూస్తాయి. అతను రానినాడు ఎందుకో దిగులుగా ఉంటుంది. సాయంత్రం తనువచ్చేటప్పుడు లోనే అతను వస్తాడు. శుక్రవారం నేను త్వరగావస్తే అదేటైముకుఅక్కడుంటాడు, సరిగ్గా టైమ్ ఎల్లా తెలుస్తుందో.

కాబట్టి తను అతన్నే ప్రేమిస్తున్నదన్న మాట. మరి తనకి తెలియనిదే ఇన్నాళ్ళనుంచీ - ఈఆలోచనలోయున్న విమలను ప్రక్కనున్న ఫ్రెండు తట్టి, "ఏయ్ ఇందులోనే ఉంటావా? వస్తావా? అనగానేదిగ్గన లేచింది విమల.

ఆ రోజంతా అదో లా ఉంది. అతనిపేరు ఏమిటో, కుల మేమిటో తెలుసుకోవడం ఎందుకైనాకుంచిది. జ్యోతిషం నిజమన్నమాట. ఎప్పుడు సాయంత్రం అవుతుందా, ఎప్పుడు అతన్ని చూస్తానా అని ఎదురు చూస్తుంది. ఒకవేళ జ్యోతిషం చెప్పిన వాడుకూడ అతని .....

సాయంత్రం బస్సులో అతను మామూలుగా ఎక్కాడు. ఆ రోజు తన పక్కన ఇంకో ఫ్రెండ్ ఎక్కింది. ఆ అమ్మాయి అతనిని విమలకుచూపి అతను మాచుట్టం పేరు శ్రీధర్‌రావు బి-ఎస్-సి చదువుతున్నాడు అంది.

అమ్మయ్య! తలువని తలంపుగా ఆఅమ్మాయికి మనస్సులోనే థాంక్సు చెప్పింది. శ్రీధర్ ఎంతబాగుంది పేరు. ఎంత వద్దనుకున్నా అతనిగురించి ఆలోచనలు మానటం లేదు మనస్సులో-

ఆరోజు విమల యింటికి వచ్చేటప్పటికి వదిన మునిముని నవ్వులతో ఎదురొచ్చి 'ఈ రోజు బలే తమాషా జరిగింది చెప్పుకోచూద్దాం'

'నువ్వే చెప్పు నే వింటా' అంది తెలివిగా విమల.

'ఇవ్వాళ ఒక అమ్మాయినిచూడటానికి ఒక అబ్బాయి వస్తాడట- జ్యోతిష్కుడు చెప్పినవాడు అవునో కాదో చూసుకో.....

మర్నాడుమ్యాట్నీసినిమాకువెళ్ళి వస్తున్నారు వదినామరదలూ-వీధిలో శ్రీధర్‌రావు కనుపించాడు. "విమల, విమల అదిగో చూడుఅతనే నిన్నమన ఇంటికివచ్చింది- చూడుబాగుండలేదు"ఖఅంది.

వారంరోజులు గడిచినవి-ఆరోజు శ్రీరామనవమీ- ఆదివారం కాలేజి సెలవు- ఎవరోబైట తలుపుతట్టేరు- వదినవెళ్ళితలుపుతీసి "రండిశాస్త్రులు గారూ" అంది.

విమల ఎవరు వదినా? అంటు బైటకువచ్చింది. ఆనాడువచ్చినజ్యోతిష్కుడే- ఇంకెవరు, విమలానిర్ఘాంతపోయింది. ఇంతలోనే అక్కడికి వచ్చి శ్రీధర్‌ను చూసింది.

ఏంరా శ్రీధర్ యీమే విమల- జ్యోతిష్కునివేషంలోయున్న శ్రీధర్‌రావు స్నేహితుడను దండ్రదనిచూచి బాగుంది వదిన వేషంవేషానికి తగ్గ మోసం అనుకుని నవ్వుకున్నారు.

మనవిశ్వవిద్యాలయాలు:

# ఢిల్లీ విశ్వవిద్యాలయం

రచన:- డాక్టర్ జి. యస్. మహజని

ఢిల్లీ విశ్వవిద్యాలయం 1922 లో రీడింగు ప్రభువు వైస్రాయిగా వున్నప్పుడు నెలకొల్పబడింది. ఆయనే ఢిల్లీ విశ్వవిద్యాలయపు తొలి అధ్యక్షుడు. ఢిల్లీ విశ్వవిద్యాలయం నెలకొల్పబడిన తర్వాత పది సంవత్సరాలపర్యంతం దానికి స్థిరమైన చోటు లేదు. ఢిల్లీవిశ్వవిద్యాలయం పాలకశాఖ కార్యాలయం కొన్నాళ్ళు అండర్ హిల్ రోడ్డులోను, తర్వాత నెం. 24 అలిపూర్ రోడ్డులోను, ఆటుతర్వాత కర్జన్ భవనంలోను ఆ తర్వాత పాత సెక్రటేరియెటులోని లెజిస్లేటివు అసెంబ్లీ గదిలోను వుండేది. 1933 అక్టోబరులో విల్లింగుడన్ ప్రభువు అధ్యక్షుడైనప్పుడు ఆ కార్యాలయం పూర్వపు వైస్రాయి భవనం ఆవరణలోకి మార్చబడింది. అప్పటినుంచీ ఢిల్లీ విశ్వవిద్యాలయం అక్కడే వున్నది. ఢిల్లీ విశ్వవిద్యాలయ ఆవరణ వైశాల్యం 550 ఎకరాలు.

పెడరల్ విశ్వవిద్యాలయంగా రూపొందించి, దాని అనుబంధ కళాశాలలన్నింటినీ, విశ్వవిద్యాలయ ఆవరణలోనే నెలకొల్పాలనే సిద్ధాంతం వర్మారిస్ గైయర్ విశేష దూరదృష్టితో చేసిన నిర్ణయం. ఆయన 1938 నుంచి 1950 వరకు ఢిల్లీ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులుగా పని చేశారు.

ఢిల్లీ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా వున్న 21 కళాశాల సంస్థలలోనూ, 12 సంస్థలు యిప్పుడు విశ్వవిద్యాలయ ఆవరణలోనే వున్నాయి.

#### ప్రస్తుత స్వరూపం

ఢిల్లీ విశ్వవిద్యాలయంలో ఇప్పుడు ఎనిమిది కోర్సులు బోధించబడుతున్నాయి:- ఆర్ట్సు (1922), సైన్సు (1922), లా (1924), మెడిసిన్ (1945), ఎడ్యుకేషన్ (1947), అగ్రికల్చర్ అండ్ ఫారెస్ట్రీ (1947) టెక్నాలజీ (1947), సోషల్ సైన్సెస్ (1949).

#### విద్యార్థుల సంఖ్య

క్రిందటి ఆగస్టు లెక్కలను బట్టి ఢిల్లీ విశ్వవిద్యాలయంలోని విద్యార్థుల సంఖ్య 12,533 వారిలో 9,157 మంది పురుషులు, 3,376 మంది స్త్రీలు. మొత్తం విద్యార్థులలో 300 పైగా పరిశోధనలు సాగిస్తున్న విద్యార్థులు, 2310 మంది పోస్టు గ్రాడ్యుయేటు విద్యార్థులు, 7059 మంది అండర్ గ్రాడ్యుయేట్లు, 850 మంది ప్రి-మెడికల్ విద్యార్థులు, 1987 మంది మొదటి తరగతి కోర్సులోని విద్యార్థులు మొత్తం 21 కళాశాలలోను ఒకటి అనుబంధ కళాశాల. అందులో అధ్యాపకుల ప్యాస్ కోర్సు బోధించబడుతుంది. మిగతా కళాశాలలో ఆనర్సు లేక ప్రొఫెషనల్ టీచింగు కోర్సులు బోధించబడతాయి. స్త్రీలకు ప్రత్యేకంగా అయిదు కళాశాలలు ఉన్నాయి.

#### దేశ విభజన ఫలితాలు

ప్రజాస్వామిక వ్యవస్థలో ఏ విశ్వవిద్యాలయంకూడ ఏకాకిగా మనలేదు. ప్రజాభిప్రాయాన్ని పాటించక తప్పదు. శరణార్థుల రాక విపరీతం కావడంతో, వారిలోని విద్యార్థుల నిమిత్తం, కళాశాలలు విశ్వవిద్యాలయ ఆవరణలో వుండనవసరంలేకుండా పని చేయడానికి వీలుగా ఢిల్లీ విశ్వవిద్యాలయ శాసనం 1952 లో సవరించబడింది. ఆ సవరణల ఫలితముగా ఉపాధ్యక్షుని పదవీ కాలము అయిదు సంవత్సరాలకు పరిమితము చేయబడింది.

మన విశ్వవిద్యాలయాలు ఉన్నత ప్రమాణాలను నిలబెట్టవలసివున్నది. ప్రజాస్వామిక వ్యవస్థ ఏర్పడిందని విద్యాప్రమాణాల స్థాయి తగ్గకూడదు. స్వీయ అభివృద్ధినేగాక, క్రొత్త సమస్యలను ఎదుర్కొనగల శక్తిని విశ్వవిద్యాలయాలు కలిగి వుండాలి. ఈనాడు ఢిల్లీ జనాభా విపరీతంగాపెరిగింది. చదువుకునే విద్యార్థుల సంఖ్య ఎక్కువైపోయింది.

ఢిల్లీ విశ్వవిద్యాలయపు ఆవరణలో కొంతభాగం, విభిలేక, విశ్వవిద్యాలయపు అధికారుల చేయిదాటిపోయింది. అందువల్ల క్రొత్త కళాశాలలను నెలకొల్పడానికి ఆ ఆవరణలోస్థలంలేదుఅందువల్లమనమొదటి ఆశయాన్ని మార్చుచేసుకొని, విశ్వవిద్యాలయపు ఆవరణ వెలుపల కళాశాలలనునెలకొల్పడానికి అంగీకరించవలసివచ్చింది. బి. యస్. సి. పాస్ కోర్సును మాత్రం యితర కళాశాలలకు మార్చడానికి అంగీకరించారు.

ఢిల్లీ విశ్వవిద్యాలయానికి మౌంట్‌బాటెన్ దంపతులకు గల సంబంధం విచిత్రమైనది. ఢిల్లీ విశ్వవిద్యాలయం రజతోత్సవం సందర్భంలో, అప్పుడు అధ్యక్షుడుగా వున్న మౌంట్‌బాటెన్ ప్రభువు తన స్నాతకోపన్యాసములో, తన వివాహంయొక్క రజతోత్సవము కూడా ఆ సంవత్సరమే వచ్చినదని చెప్పారు. అంతేగాక 1922 ఫిబ్రవరి లో మౌంట్‌బాటెన్ ప్రభువు యిప్పటి విశ్వవిద్యాలయ భవనములోని 13వ నెంబరు గదిలోనే తనను వివాహం చేసుకోవలసిందిగా ఆయన తన భార్యను అడిగారట. ఆ గదిలో యిప్పుడు విశ్వవిద్యాలయ రిజిస్ట్రారు వుంటున్నారు-

#### మూడు సంవత్సరాల కోర్సు

కేంబిడ్జి, ఆక్సుఫర్డులలో వలెనే, ఢిల్లీ విశ్వవిద్యాలయంలో యిప్పుడు మూడు సంవత్సరాల డిగ్రీ కోర్సు ప్రవేశపెట్టబడింది- ఈ ప్రాంతంలోని స్కూళ్లు విద్యార్థులను హైయ్యర్ సెకండరీ పరీక్షకు తయారుచేస్తాయ్యి అంటే యితర ప్రాంతాలలో మెట్రికు. లేషన్‌పూర్తయినతర్వాత మరొకసంవత్సరంపూర్తయిన దన్నమాట. ఇతర విశ్వవిద్యాలయాలలో ఒక విద్యార్థి మెట్రిక్యులేషన్ పూర్తయిన తర్వాత కళాశాలలో చేరి, నాలుగు సంవత్సరాలు చదివితేతప్ప డిగ్రీ రాదు. డిగ్రీని పొందడానికి చదువవలసిన కాలం విషయంలో ఢిల్లీ విశ్వవిద్యాలయానికి, యితరవిశ్వవిద్యాలయాలకు తేడాలేదు. సెకండరీ విద్యా పరిషదన సంఘం నివేదికలో వివరించబడిన ప్రకారం 1960 వ సంవత్సరం నాటికి భారత దేశంలోని అన్ని విశ్వవిద్యాలయాలలోను ఢిల్లీ పద్ధతి అమలులోకి రావాలని నిర్ణయించబడింది. అంటే హైస్కూళ్ళు మెట్రిక్యులేషనునుంచి హైయ్యర్ సెకండరీ స్థాయికి పెంపొందించబడతాయి. కళాశాలలో ప్యాసుకు ఆనర్సుకు మూడు సంవత్సరాల డిగ్రీ కోర్సు ప్రవేశ పెట్టబడుతుంది.

#### ఫెడరల్ స్వరూపం

ఢిల్లీ విశ్వవిద్యాలయం యొక్క రెండవ విశిష్ట లక్షణం దానియొక్క ఫెడరల్ స్వరూపం, కళాశాలలపైన సక్రమమైన కంట్రోలు కలిగి వుండడం ఏ కళాశాలకూడ 600 కు పైన విద్యార్థులను చేర్చుకోడానికి వీలు లేదు. కళాశాల అధ్యాపకులను యీ విశ్వవిద్యాలయ ప్రతినిధులతో కూడిన ఒక సెలెక్షను కమిటీ నియమిస్తుంది. ఒక అధ్యాపకునికి ఏదైనా అన్యాయం జరిగితే, అప్పీల్ కమిటీకి తెలియచెప్పుకోడానికి విశ్వవిద్యాలయం యొక్క అనుమతిని కోరవచ్చును. కళాశాల అధ్యాపకుల యొక్క విశ్వవిద్యాలయ అధ్యాపకుల యొక్క జీతాలలోతేడాలేదు. మూడవ లక్షణం ఏమిటంటే ప్రపంచంలోని అన్ని దేశాల విద్యార్థులు యిక్కడ విద్యాభ్యాసం చేస్తున్నారు- గత సరపత్రం యిక్కడ 140 మంది విదేశీ విద్యార్థులున్నారు. ఆర్థిక వ్యవహారాల కళాశాల, ఆఫ్రికా సమన్వయ పరిశీలనశాఖ, అంతర్జాతీయ వ్యవహారాల పరిశీలన శాఖ ఎక్కువ మందిని ఆకర్షిస్తున్నాయి.

#### వైద్య కళాశాలే లోపం

మాకు కొన్ని కొరతలు కూడ వున్నాయి. పురుషులకు వైద్య కళాశాలలేదు. ప్రి-మెడికల్ పూర్తి చేసిన తర్వాత, ఆ విద్యార్థులు యితర రాష్ట్రాలలోని వైద్య కళాశాలలోకివెళ్ళవలసి వస్తున్నది. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక క్రింద ఒక వైద్య కళాశాలను తప్పనిసరిగా నెలకొల్పాలని రాష్ట్ర ప్రభుత్వం, విశ్వవిద్యాలయ అధికారులు కేంద్రప్రభుత్వానికి నొక్కి చెప్పారు.

ఢిల్లీ విశ్వవిద్యాలయంలోని విద్యార్థులలో నూటికి 80 మంది ఎనిమిది మైళ్లదూరంనుంచివస్తారు. ఒక్కొక్క విద్యార్థి బస్సుకు నెలకు 15 రూపాయలు ఖర్చుపెడతాడు, రోజుకు ఒకటిన్నర గంటలకాలం వృథా అవుతుంది. సబర్బన్ రైల్వే లైను నిర్మించాలనే మా కోర్కెను ప్రభుత్వం మంజూరుచేస్తుందనుకొంటాను.

#### కొన్ని సమస్యలు

ఢిల్లీ నేడు ద్విభాషా ప్రాంతంగా తయారైంది. సైన్సు సాంకేతిక కోర్సుల విషయంలో ఆంగ్ల భాషలోనే బోధన జరుగుతోంది. ఇతిహాసాది శాస్త్రాల బోధన హిందీలో జరపడానికి ప్రోత్సహిస్తున్నాము. హిందీలో పరీక్ష పత్రాలు వ్రాసే అవకాశం విద్యార్థుల అభీష్టానికి వదిలి పెట్టబడింది. విద్యార్థులు ఆంగ్లంలో అర్థం చేసుకోలేకపోతే, హిందీ చెప్పమని అధ్యాపకులకు సలహా యివ్వబడింది. విద్యా ప్రమాణాలు తగ్గిపోకుండా మార్పులు క్రమంగా ప్రవేశ పెట్టబడతాయి.

#### టుటోరియల్ విధానం

కళాశాలలలో విద్యార్థుల సంఖ్య విపరీతంగా పెరుగుతున్నా భయపడవలసిన అవసరంలేదు. మూడు సంవత్సరాల డిగ్రీకోర్సువున్న కళాశాల ప్రిన్సిపాలు మొదటి, రెండు సంవత్సరాల కోర్సువిద్యార్థులందరినీ 20 మంది చొప్పున జట్లు జట్లుగా ఏర్పాటుచేసి, ఒక్కొక్క జట్టు ఒక్కొక్క ట్యూటరు ఆధిపత్యము క్రింద వుంచాలి. ఆ ట్యూటరు స్థానిక సంరక్షకుడు గాను, మిత్రుడుగానూ, మార్గదర్శకుడుగానూ వుంటారు. రెండు వారాల క్రిందట ఒక విద్యార్థిష్ఠిని ఏర్పాటుచేసి, వివిధ విషయాలను చర్చించాలి.

ఈ గోష్ఠుల నిర్వహణ, విషయ సేకరణలలోఅధ్యాపకులకు 6వారాల శిక్షణ తరగతులు ఏర్పాటు చేయబడాలి. ఈ గోష్ఠుల సందర్భములో అధ్యాపకులు తెనిటి విందు యివ్వడానికి ధన సహాయం వుండాలి.

ఏ విషయంలోకూడ ఒక నిర్ణీతమైన పరిష్కారమార్గం లేదని హార్వార్డు నివేదిక చెపుతున్నది. విద్యార్థులకు పరీక్షలకు సంబంధించని విషయాలలో ఆసక్తిని రేకెత్తించాలి. అందువల్ల ఇట్టి గోష్ఠుల నాయకత్వయోజనాలను సాధించగలవు. నీతిసూత్రాలు, బోధనల వలన కంటె యిట్టి గోష్ఠులలోని అనుభవాల దృష్ట్యా విద్యార్థులు మానవతా స్వభావాన్ని, బుద్ధితలనుఅలవరించుకొని, మంచినడత నేర్చుకొంటారు. పాఠ్యగ్రంథాలలో లభ్యంకాని అనేక లోకానుభవ విషయాలను విద్యార్థులక

# ఆంధ్రసీమలో బౌద్ధమత వ్యాప్తి

శ్రీ ఆదిరాజు వీరభద్రరావు

శాక్య వంశ్యుడు కుమారుడయిన సిద్ధార్థుడు మానవాళి అనుభవించుచుండెను. దుఃఖములను దూరముచేసి వారికి ఆనంద మార్గమును కనుగొనుటకు సర్వసంగ పరిత్యాగము చేసి, అరణ్యములలో ఘోర తపస్సు చేసి చివరకు అవరమజ్ఞానమును పొందెను. అంత సిద్ధార్థుడు బుద్ధుడయ్యెను. బుద్ధుడు బోధించిన సూక్ష్మసందేశము ఒక మతముయి బౌద్ధ మతముగా ప్రపంచమున ప్రసిద్ధి పడసెను. ఇది రెండు వేల అయిదువందల సంవత్సరముల క్రిందట జరిగిన విషయము.

బుద్ధ భగవానుడు బోధించిన సూక్ష్మ సందేశము ప్రజాభిమానమును చూరగొనెను. నీతి ప్రవర్తన, ప్రేమ, అహింస అనువాటికి బుద్ధుడు ఎక్కువ ప్రాధాన్య మొసగెను. మరియు వర్ణ భేదములు, యజ్ఞయాగాది కర్మ కాండలు, మతము పేరిట పశు హింసా-ఇత్యాది కార్యకలాపములలో ఉక్కిరి బిక్కిరియగుచున్న హిందూ జనమునకు బుద్ధ సందేశము ఎంతో తృప్తిని, స్వాతంత్ర్యమును, వ్యక్తి గౌరవమును ప్రసాదించెను. బౌద్ధ మతము మొదట ఉత్తర హిందూస్థానమునందును, తరువాత దక్షిణాపథమునందును, శీఘ్రముగ నీలోగ, బర్మా, జిబెట్టు, చైనా, జపాన్ మున్నగు దేశములందును గణ్యతను పొందెను.

సిద్ధార్థుడు బుద్ధుడయిన పిమ్మట ఆంధ్ర ప్రాంతమునకు వచ్చినట్లు ఒక గాథకలదు. బుద్ధుని శిష్యుడగు పూర్ణుడను బ్రాహ్మణుని సోదరుడొకడు మాదు వందల మంది శిష్యులతో ఉత్తర పినాకినీ ముఖద్వారమందలి రేవు పట్టణముకడ దిగెనని మరియొక గాథకలదు. కాని యీ రెండు గాథలకు పొంతనను, సమ్మతి పోయినను ఆ సమయమందు బౌద్ధ మతావలంబులు పోయినను బౌద్ధ మతాభిమానులు అగు రాజులు ఆంధ్రదేశము[illegible] తెలియుచున్నది. అశోక చక్రవర్తి ఆంధ్ర దేశములో బౌద్ధ మతమును ప్రవేశపెట్టినట్లు చరిత్రాత్మక సత్యము. క్రీస్తు కు పూర్వము 260 సంవత్సర ప్రాంతము నాటికే అనంతపురం జిల్లా గుత్తియందు అశోక మహారాజు ధర్మ సందేశము లాశాసనము వేయించియున్నాడు అనిని ధర్మ లిపుల నాదరు. అంతియే కాక, మహాదేవ భిక్షువు అను పండితుని ఆంధ్ర దేశమునకు పంపియున్నాడు. మహాదేవ భిక్షువు అను పండితుడు ధాన్య కటకమునందు నివాసమేర్పరుచుకొని ధర్మ చక్ర ప్రవర్తనము గావింపసాగెను. మహాదేవ భిక్షువు చైత్యవాది. కనుక ధాన్యకటకము మహా చైత్యముగా వెలసెను. ఆచారమునందు సంస్కారమును మార్చుమని గోరువారిని మహా సాంఘికులనుచుండిరి మహా సాంఘిక సిద్ధాంతములకే అశోకుడు ఆంధ్ర దేశమున ప్రచారము చేయించెను. మహాదేవ భిక్షువు ఉద్యమము జయప్రదముగనే సాగినట్లుతోచుచున్నది. ఏలయన అశోకుని ప్రేరేపణ చేతనే ఆంధ్రులు బౌద్ధ మత మవలంబించిరని అశోకుని పదమూడవ శిలా శాసనము స్పష్టము చేయుచున్నది. ఆ శాసనమున "తన రాష్ట్రములోనివారలవలెనే యవనులు, కాంభోజులు, నాభికులు, భోజులు, పైతానికులు, ఆంధ్రులు, పుళిందులు, తనచే ప్రకటింపబడిన బుద్ధ ధర్మమును అవలంబించిరి" అనియున్నది.

ప్రాచీన బౌద్ధ వాఙ్మయము పరిశీలించినచో ఆంధ్ర భిక్షుకుల సంప్రదాయ మొకటి ఉన్నట్లు తెలియుచున్నది. ఈ ఆంధ్ర సంప్రదాయ బౌద్ధులను గూర్చి అమరావతి, నాగార్జునకొండ శాసనములందు నూతనలు కలవు.

ఆంధ్ర బౌద్ధులు ప్రచారార్థము దేశ భాషనే వాడుచుండిరి. వ్యాఖ్యానములను వ్రాయుట కు తెలుగు భాషనే వాడియుండిరి. క్రీస్తు శకము మొదటి శతాబ్దములో తెలుగు భాష ఏ విధముగానుండెనో మనకు తెలియదు. కొన్ని కొన్ని దాఖలాలనుబట్టి ఆంధ్ర సీమలోని జనులు తెలుగు మాట్లాడుచుండిరని చెప్పవచ్చును. జనుల భాషలో మత ప్రచారము సాగినందున ఆంధ్రులు బౌద్ధ ధర్మోపదేశములను సులభముగా గ్రహించి, విశేషముగ నాకర్షితులయిరి.

బౌద్ధ సన్యాసులు తమ నివాసములకు విజన ప్రదేశములనే ఎన్నుకొనుచుండిరి. ప్రకృతి రామణీయకము, జలసమృద్ధికొండలు, గుహలుగలచోట్లు వారికెక్కుడుగా వరణీయములైయుండెను. ఈ ప్రాంతములు వారి జపతపాదులకును, జనాకర్షణమునకు ఎక్కువ అనుకూలముగా నున్నట్లు తోచుచున్నది. నీటివసతిలేనిచోట్లలో తటాకములు నిర్మించినారు. కొండలమీద బావులు త్రవ్వించినారు. తటాకచిహ్నములు జగ్గయ్యపేట, భట్టిప్రోలు మొదలగు ప్రదేశములందు గనుపడుచున్నవి రామతీర్థము కొండ మీద గొప్పతటాకము త్రవ్వబడినది. ఈచెరువులోనికి నీటిబుగ్గలు ప్రవహించునట్లు చేయబడినది. కొండలమీదచెరువులు, బావులు త్రవించినట్లు శాసనాధారములు కలవు. ఆంధ్ర జనులభక్తి విశ్వాసములు చూరగొనకపోయి యుండినచో భిక్షువులిట్టి ఘనకార్యములు ఒనరింపలేకపోదు వారా! ఒకచోట ఎడతెరకక పారుచుండెడు జలపాతములు, మరియొక చోట సముద్ర తీరములవాయువులు, ఇంకొకచోట ప్రకృతి సౌందర్యము-ఇట్టివి ఆంధ్ర బౌద్ధుల నివాస ప్రదేశములు.

ఆంధ్రదేశములోనున్న బౌద్ధ స్థలములు దక్షిణాపథమందున్న హిందూ కట్టడములకంటె అధికతరముగావిలువగలిగియున్నవని లాంగ హార్ట్సుఅను పాశ్చాత్యపండితుడు వ్రాసియున్నాడు. ఆంధ్రదేశములో గనపడుచున్న బౌద్ధ పతిష్ఠానములకంటె ఎక్కువగా మరెచ్చటను గనబడుటలేదు. ఉత్తరమున గంజాంజిల్లాలలోని శాలిహుండమునుండి దక్షిణమున గుంటూరు జిల్లాలోని చిన్నగంజాము వరకును, పడమట అనంతపూరు జిల్లాలోనిగుత్తి నుండితూర్పునగుంటూరుజిల్లాలోనిభట్టిప్రోలువరకును బౌద్ధమత కేంద్రములు పెక్కువ్యాపించి యుండెను. క్రీస్తుకు పూర్వమునుండి యేసుస్వామిగ పరిత్యాగులైన ఆంధ్రబౌద్ధ భిక్షువులు, భిక్షుణులు ఆంధ్రదేశమంతయు కలయదిరిగి తమ ప్రచారముచేయుచుండినట్లు స్పష్టమగుచున్నది.

బౌద్ధులు తమ నివాస ప్రదేశములందు స్తూపములను నిర్మించిరి. స్తూపములనగా, ధాతుగర్భములు. బుద్ధ భగవానుని, లేదా బౌద్ధయోగియొక్క ధాతువులను పూడ్చిపెట్టి కట్టినకట్టడములు, స్తూపము, చైత్యము మొదలు సమానార్థకములు గానేయుండెను. కాని తరువాత చైత్యము దేవాలయముగా భావింపబడి బుద్ధారాధనలు జరుగసాగెను. చైత్యములో స్తూపమొక ప్రధాన భాగముగా నయ్యెను.

బుద్ధుడేమో తన్ను పూజింపవలదని అనుయాయులకు బోధించెను. తరువాత తన ధాతువులకు చక్రవర్తికి జరుగు మర్యాద జరుపవలసినదిగా ఆదేశించెను. ఆయన ధాతువులపై స్తూపములు నిర్మితములయ్యెను. బుద్ధుని ప్రతీకచిహ్నములగు వృక్షము, చక్రము, త్రిశూలము మొదలగునవి దేవాలయములలో పూజార్హములయ్యెను. క్రీస్తుశకము రెండవ శతాబ్దములో నాగార్జునాచార్యులు మహాయానసంప్రదాయము వెలకొల్పెను. ఈ సంప్రదాయము ననుసరించి స్తూపములలో, చైత్యములలో, విహారములలో బుద్ధదేవుని విగ్రహములు ప్రతిష్ఠింపబడెను. బుద్ధారాధనలందు ధూపదీప నైవేద్యములు, హారతులు, జేగంటలు-ఇత్యాది హిందూ మత పూజావిధానపు కర్మకాండ తతంగ మంతయు ప్రవేశపెట్టబడెను. దేవాలయములు అలంకార భరితమై, జనాకర్షణీయముగా నుండెను. బుద్ధ భగవానుడు తొమ్మిదవ యవతారమను సూపాయ కలుగసాగెను. మహాయాన బౌద్ధము వికసించిన కొలది బౌద్ధము హిందూ జనులను ఎక్కువగ నాకర్షించినది. శిల్పము చిత్రజల్లుగ కురిసినది.

క్రీస్తుశకము ఆరవ శతాబ్దము వరకు బౌద్ధస్తూపముల ప్రభావము ఆంధ్రులమీద అమితముగా నుండెను. ఆంధ్రులు ఈ స్తూపములను, చైత్యములను దర్శించి, పెక్కు కానుకలర్పించి భక్తిని ప్రకటించుచుండిరి. ఆ చైత్య దేవాలయములోని బుద్ధ దేవుని దర్శించుకొని తమ మనస్సులయందు రేగిన అశాంతిని తగ్గించుకొనుచుండెడివారు. ఆకరుణా స్వభావపు నిదర్శనము వారికి శాంతి, దయ, జాలి, అహింస-ఇత్యాది గుణము లలవడునట్లు చేయుచుండెను. ఇంక మానవులకు కావలసిన దేమున్నది?

సర్వజన మాన్యములై సంశోభితములై అభిరామణీయకములై యుండిన ఆ స్తూపములు, చైత్యములు విహారములు కాలగర్భమున అణగిపోయినవి. అయినను అర్ధశతాబ్దాల క్రిందట కృషి వలన శిథిలావశేషములు బయటపడినవనలను ఆంధ్రశాతవాహన పరపశులను గావించుచున్నవి. ఈ శిథిలావశేషములు ఆంధ్రదేశము నందంతటను కొల్లలు కొల్లలుగా, కుప్పలు, తిప్పలుగానున్నవి. రామతీర్థము, సంఘారామము, జగ్గయ్యపేట, కొడవలి, అరుగొలను, గుంటుపల్లి రామిరెడ్డిపల్లె అను మారుపేరుగల గుమ్మడిదుర్రు, అల్లూరు, బెజవాడ, గుడివాడ, ఘంటసాల, నాగార్జునకొండ, బేజెర్ల, గరికపాడు, గోలి, అమరావతి, పెనుమడ్డూరు, ఆదుర్రు, పిఠాపురము, నందిగామ, పెదగంజాం, కనుపర్తి, ఉందవల్లి, సీతానగరము మొగల్రాజపురము, ఉదయగిరి, తెలంగాణములోని కొండాపురము, ఫణిగిరి, గాజులబండ మున్నగునవి విరాజమానములగు బౌద్ధ క్షేత్రములే. కాలపరిమితిచేనిచ్చిన ఈ చిన్న వ్యాసములో బౌద్ధమతము ఆంధ్ర దేశపు నలుమూలలకు వ్యాప్తిచెంది ప్రజలమతము బౌద్ధమతముగా మారుకొనినట్లు స్పష్టము చేయగలదు.

అమరావతియందలి, భట్టిప్రోలు నందలి స్తూపములు ఆంధ్రదేశములో మిక్కిలి పురాతనములయినట్టివి. ఈ రెండు క్రీస్తుకుపూర్వము మూడవ శతాబ్దములో నిర్మితమయినట్టివి. ఇవి ఇటుకకట్టడములు. తరువాత రాతికట్టడములు ప్రబలినవి. అమరావతిలోని స్తూపము మహాచైత్యముగా ప్రసిద్ధికెక్కుటయేగాక విదేశీయ బౌద్ధులకు లజ్జబంతిగా తలరారినది. ఇచ్చట 20 విహారములు 1000 మంది భిక్షువులు ఉండిరి. గొప్ప విశ్వవిద్యాలయముండెను. ఇచ్చట వాస్తువిషయక పరిజ్ఞానము అత్యద్భుతముగా ప్రదర్శింపబడినది. అమరావతీ స్తూపములోని చంద్రకాంతశిలా ఫలకములమీద శిల్పవిద్యాసము అపూర్వసౌందర్య శోభితము. ఈ శిలాఫలకము లివ్వాడు లండన్ మ్యూజియమునందుండి పాశ్చాత్యులను ఆశ్చర్యచకితులను గావించుచున్నవి. అమరావతీ శిల్పసంప్రదాయ మొకటి ఏర్పడుటచే దీనియందలి శిల్పప్రభావము ఎట్టి మహత్తరమైనదో విశదము చేయును.

నాగార్జునకొండ మరియొక బౌద్ధ క్షేత్రరాజము. ఇచ్చట అయిదంతస్తుల భవనముండెను. ఒక్కొక్క అంతస్తునందు నాలుగేసి విహారములు, నాలుగేసిగొప్ప శాలలుండేవి. ప్రతి విహారమునందు బుద్ధదేవునిబంగారు ప్రతిమ ఉండుచుండెను. ఇంకొకవిడిగుట్ట మీదనున్న మఠములో భిక్షువుల కొరకు 800 గదులుండెను. సుమారు పద్దెనిమిది వందల సంవత్సరముల క్రిందట నాగార్జునకొండకు మారుగా కృష్ణానదిప్రవహించుచుండెను నదిలోనుండి నీరు కొండమీదికివచ్చునట్లుగా కాలువలుత్రవ్వి ఏర్పాటు చేసినారు. ఎంతటి విజ్ఞానమునులో చూడండి.

భట్టిప్రోలులో దొరకిన బరిణపల్లను, దానిమీద లిఖితమయిన అశోక లిపి పల్లను దాని ప్రాచీనత రూఢియగుచున్నది. జగ్గయ్యపేటలోనిది క్రీస్తుకు పూర్వము రెండవ శతాబ్దమునాటి మహాచైత్యము. గుంటపల్లి క్రీస్తుకు పూర్వము నిర్మాణ మయినట్టిదే. ఇచ్చట పాలీభాషలో ఒక భిక్షుణిని చేసిన శాసనముగలదు. రామతీర్థము అతిపురాతన బౌద్ధతీర్థమని పేరుపొందినది. ఈ తీర్థమున ఆంధ్రక భిక్షువులు నివసించుచుండిరి. ఆంధ్రకులనగా ఆంధ్రులే. రామతీర్థములో దొరికిన రాజముద్రికలు పుట్టివి. ఆరింటిలో చైత్యచిహ్నములు గలవు. సంఘారామము మహానది కుపనదియగు తెవివాహ నదీ సమీపమున నున్నది. ఇచ్చటి కట్టడ విధానమునుబట్టి చూడగా, అది ఎంతటి ప్రాచీనకాలము నాటిదో ఇదమిత్థమని నిశ్చయించుట వీలు లేనంత పురాణ ప్రసిద్ధికలిగియున్నది. ఘంటసాలను పూర్వకాలమున కంటకశైలమనుచుండిరి. కంటకము సిద్ధార్థుడెక్కిడి అశ్వరాజము పేరు. యీ కంటకము నెక్కియే అశ్వారోహి సిద్ధార్థుడు మహాభినిష్క్రమణ మొనర్చెను. బొజ్జన్నకొండ అనెడు శంఖారం, కోరుకొండ, ఎక్కిశాలెం, గుంటుపల్లి నీకానగరం, మొగలిరాజపురం ఉండవల్లి (మూడంతస్తులు) మున్నగునవి సుప్రసిద్ధములుగల చోట్లు.

ఆంధ్రదేశములోని స్తూపములందు ధాతువులున్న పెట్టెలు దొరకినవి. ఆ పెట్టెలలో ముత్యములు, బంగారు పుష్పములు, రత్నములు, ఆభరణములు, పూసలు, చిన్ననాణెములు, నాగాపృతమైన త్రిశూలము, చిత్రలేఖనముగల త్రిశూలము ఉండెను. అశోకుని లిపిలోనున్న ఒక పుస్తకము లోహపత్రమైనట్టిది దొరకినది. ఇది చింత విషయముగా గనుపడుచున్నది.

బయటపడి వెలుతురు చూడవలసిన మంటి దిబ్బలు ఇంక నెన్నోయున్నవి- భూమిలో ఇంక నెంతో మహత్తు దాగియున్నది.

ఆంధ్రదేశములోని బౌద్ధాచార్యులు సర్వసంగ పరిత్యాగులు, నిరాడంబర జీవులు, పవిత్రశీలురు, విద్యావివేకములకును, శాంతిత్యమునకును, ప్రతిభకును, సౌజన్యమునకును, ప్రజాసేవ తత్పరతకును ప్రసిద్ధి చెందినవారు. స్తూపతటాకాది నిర్మాణములు, దేవాలయములలోని ఆరాధన కలపాదులు ఆంధ్ర ప్రజలను ముగ్ధులను గావించినవి. వర్ణశృంఖలములను తెగద్రెంచి, సర్వసోదర భావమును పెంపొందజేసి, భయోత్పాతములను, మూఢ విశ్వాసములను నిర్మూలనము చేసి ప్రజలను నాగరకతా విశిష్టులనుగా జేసినది బౌద్ధము. అందుచే రాజు మొదలుకొని పేదవరకు అందరియందు బౌద్ధ మతాసక్తి మొలకెత్తి, క్రమముగా వ్యాప్తి చెందినది. బౌద్ధము మూలమున శిల్ప కళ శోభించినది, వాస్తుకళ ఉన్నతి చెందినది, స్థావత్యకళ వన్నెలు దీర్చినది. ఆ శోభ, ఆ యలంకారము, ఆ జీవము చాలవరకు పోయినప్పటికిని శిథిలావశేషములు ఒక సంస్కృతి యొక్క చిహ్నములుగా నున్నవి. ఇవియే ఆంధ్ర సంస్కృతిని, నాగరకతను తీర్చిదిద్దినవి.

శాతవాహన రాజుల కాలములో బౌద్ధ మతము, బౌద్ధ కళ వృద్ధిలోనికి వచ్చినది. శాతవాహనులు వైదిక మతాభిమానులయ్యును బౌద్ధము నెడ గౌరవాదరములను జూపిరి. నాగార్జునకొండ దాపున విజయపురివెలసియుండెను. ఈ పురము ఇక్ష్వాకు రాజుల రాజధాని. ఇక్ష్వాకుడయిన మహారాజు మాధరీపుత్ర శ్రీ వీరపురుష దత్త అనువాడు క్రీ. శ. మూడవ శతాబ్దములో నుండెను. ఇతడు బౌద్ధ మతము అవలంబించెను. బౌద్ధ మతమునకు ఈరాజుచేసిన మేలు అపరిమితము. ఆంధ్రబౌద్ధ మత చరిత్రలో ఇక్ష్వాకరాజుల కాలము స్వర్ణయుగమని చెప్పవలెను. శాంతి శ్రీ బోధి శ్రీ అను రాజవాన స్త్రీలును బౌద్ధ విహారములనునిర్మించి, బౌద్ధమత వ్యాపనమున ప్రధాన పాత్రను వహించిరి. సింహవర్మ పల్లవుడను వాడు బుద్ధ దేవుని విగ్రహమును అమరావతీ స్తూపమునకు అరవశతాబ్దమున సమర్పించెను. ఆనంద గోత్రీకులు, శ్రీచంద్ర శాతవాహనుడు, శాలంకాయన మహారాజులు బౌద్ధ మత పోషకులై పేరుపొందిరి, ఆంధ్రరాజుల పాలనమున సమస్త విధములచేత బౌద్ధమతము ఔన్నత్య దశను అనుభవించెననుటకు లేశమాత్రము సందేహము లేదు.

హిందూ సనాతన ధర్మమునందు విప్లవము తెచ్చిపెట్టిన బౌద్ధ ధర్మమును ప్రతిఘటించు వైదిక మతాచార్యులు అప్పుడు లేక పోలేదు. బౌద్ధ మతాచార్యులు ధర్మచక్రప్రవర్తనోద్యమము నిరాటంకముగా సాగెననితలంచగూడదు. కాని బౌద్ధాచార్యులు మాత్రము సామాన్యులా? నాగార్జునాచార్యులు, ఆర్యదేవుడు, భావవివేకుడు, దిఙ్నాగుడు, కాణదేవుడు, నీలనేత్రుడు, ధర్మపాలుడు, ధర్మకీర్తి, భదంత, ఆనందుడు, ధర్మనంది, చంద్రముఖి, నాగాచార్యులు మున్నగు బౌద్ధాచార్యులు అశేషశేముషీ విభవ సంపన్నులు. నాగార్జునుడు సకల విద్యాపారంగతుడు, మహిమాన్వితుడు, బౌద్ధ భిక్షు చక్రవర్తి యనదగినవాడు. ఇతడు పదిహేనుమంది బ్రాహ్మణులను బౌద్ధమత ప్రవిష్టులనుగా జేసినవాడు. ఆర్యదేవుడు ఆచేళపురితడగు ప్రతిభాశాలి. భావ వివేకుడు గొప్ప తార్కికుడు. దిఙ్నాగుడు ఆంధ్రదేశములోని ఈశ్వరకృష్ణ పండితుని యోడించిన యోగాచారి. ధర్మపాలుడు విజ్ఞానకోశము, ధర్మకీర్తి అంకుశాంకుశలేని బౌద్ధ ధర్మ ప్రచారకుడు, బౌద్ధదర్శన కర్త. కుమారిల భట్టాచార్యులను, జైనులను వాదములందు జయించి బౌద్ధమత వ్యాపనము గావించినవాడు. కాణదేవుడు నీలనేత్రుడు, గొప్ప ప్రాసంగికులు ఇట్టివారిలో లింక నెందరోయుండిరి.

ఆంధ్రదేశములో బౌద్ధమునశించలేదు. మహాయానబౌద్ధము ప్రారంభమయినతరువాత వైదికమతమునకును, బౌద్ధమతమునకును భేదము లేకుండెను- అది శంకరాచార్యులవారు బౌద్ధమత వినాశకాండలని చెప్పెదరు. కాని అది సరికాదు. శంకరాచార్యుల వారు బౌద్ధమతమునకు ఈశ్వరావలంబనమిచ్చి, వేదములపైనిలబెట్టి అద్వైతముగా మార్చివేసెను. అందువలనే అద్వైతమతమునకు ప్రచ్ఛన్న బౌద్ధమనిపేరునచ్చినది. అమరావతి, శ్రీశైలము, భీమేశ్వరము, ఉండవల్లి మొదలగు కొన్ని బౌద్ధ క్షేత్రములు శైవ క్షేత్రములుగా మార్చబడినవి.

ఈ విధముగా వేయి సంవత్సరములు ఆంధ్రసీమయందు బౌద్ధమతము రాజ్యము చేసినది. వైదిక, బౌద్ధ మతములనుగల తారతమ్యములు రూపుమాసి రెండును ఐక్యమై పోయినవి.

(ఆలిండియా రేడియో సౌజన్యంతో)


మరియొక వారము వరకు

తగ్గింపు ధరలతో అమ్మకము

మా పోషకులు చాల మంది ఈ అవకాశమును ఉపయోగించుకొనలేదు. గనుక మేము ఈ గడువును మరియొక వారము వరకు పొడిగించినామని తెలుపుటకు సంతసించుచున్నాము.

ఈ అమ్మకము 21-7-1956 వరకు ఉండును.

మీ ఇష్టమైన దుస్తులను ఎన్నుకొనుటకు సువర్ణావకాశము:- అందమైన చీరెలు, బ్రోచెస్, నైలాన్స్, షిఫాన్స్ క్రేప్, ఉలెన్, పార్కిక్, సిల్కు సూటింగ్స్.

ఫ్యాషన్స్

పార్కులేన్, ఫోన్: 6258.

సికింద్రాబాద్-(ద)


## టెక్స్‌టైల్ మార్కెటింగ్ ఆఫీసర్‌గా మోనగించిన వ్యక్తి

హైదరాబాద్, జూలై 15

హైదరాబాద్‌నగర జిల్లా మేజిస్ట్రేటు కోర్టులో జె-టి. విలియమ్స్ అనునాతను పలువురిని మోసం చేసినటుల కేసు పెట్టబడినది. ఇతను సికింద్రాబాద్‌లోగూడా పలువురిని మోసగించినందున అక్కడి జిల్లా మేజిస్ట్రేటు కోర్టులో ఆనంద్ పోలీసు మూడు జాగ్రిషీట్‌ల దాఖలు చేసినది.

1956 మార్చిలో విలియమ్స్ హైదరాబాద్‌కు వచ్చాడు. భారత ప్రభుత్వ టెక్స్‌టైల్స్ మార్కెటింగ్ ఆఫీసర్‌గా నటించి ఉభయ నగరాలలో పలువ్యాపారస్తుల మోసగించి వస్త్రము టైబ్రైటర్లు ఇతరవస్తువుల కాజేశాడు. 1956మార్చి 26వ తేదీన హైదరాబాద్‌లోనితన ఏజంట్లు నుండి రెండు రెమింగ్‌టన్ టైబ్రైటర్ల తెప్పించుకొన్నాడు.

## గోలకొండ గ్రంథాలయం

సమాగమము:

ఖండకావ్యం. రచయిత్రి: శ్రీమతి వసంత కుమారీదేవి. రేపల్లె సాహితీ సమితి ప్రచురణ. వెలము రూపాయలు.

ఏడాదిపాటు భారతదేశమంతటా జరుగుతున్న 2500 వ బుద్ధజయంతి సందర్భంగా వెలువడుతున్న సారస్వతంలో యీనమాగమ ఖండకావ్యం కూడా ఒకటి. కావ్యమంతా యశోధరదేవి స్వగతంలో పూర్వస్మృతులతో నిండియుండి. నెయ్యము, నివేదనము, నిష్క్రమణము, నిరీక్షణము, సమాగమము (సమ్యగాగమనము) అను అయిదు శీర్షికలుగా విభక్తమై యీ కావ్యంలోని కథ సుప్రసిద్ధమై శీర్షికలు ఆధారంగానే అవగతం కాగలదు. 'నగ్నసాట్యములు=ఆడుచు' వంటి వికృత సంధులు అక్కడక్కడ ఉన్నప్పటికీ మధురధారతో నడిచిన పద్యాలకు ఒక ఉదాహరణం:

ఇది కలయా నిజమ్మ పలియింపుము
పెచ్చెలి, వీరనెవ్వరో
అదనున వచ్చినారు, హృదయ
మ్మేదియో
వచియించుచుండె, ఆ
పదనమదే నముజ్జ్వల ప్రభల్
విరజిమ్మ్మచునున్న, దల్లదే
పెదవులపైన నవ్వు, కనవే,
ప్రభుడే దయచేసినారా హెూ!
అదొకటి - ఇదొకటి:

ఖండకంద కావ్యం. రచయిత: సేనాపతి రామాచార్య. వెలముద్రింపబడలేదు.

సమాజములోని అనేక విషయాలను తీసుకొని నీతిబోధకంగాను, విమర్శాపూర్వకంగాను, పద్యాలలో కనా సమన్వితంగాను బహుచందుల వ్రాయబడిన కందపద్యముల ప్రోసు. మనుజాతిసభ జాతిబలితులు శీలప్రతిమ, ముఖకలశములు, భక్తికుడు ఇత్యాది విచిత్ర అయోమయ పద ప్రయోగాలు యీ కందాల్లో కోకొల్లలు. రచనకొక ముచ్చటనక:

అలవిందున బప్పన్నము
గలుపుకొనన్ జూచుచూడగా
మజ్జిగ కా
వలయున యని త్వరపెట్టుట
కలవడును 'పసుగ్ర పాశకాశిక
యులకున్.' (?)

వలయువారు రచయిత పేర మంథెన ఉన్నత పాఠశాల చిరునామాకు వ్రాయవచ్చును.

మహాయాన వింశకము:

నాగార్జునాచార్యుని రచనకు పి-రమణారెడ్డి ఎం-ఏ గారి అనువాదం. శ్రీ నాగార్జున బౌద్ధవిహార్ (నాగార్జున కొండ) వారు ప్రకాశకులు. బుద్ధజయంతి సందర్భంగా ఉచితంగా పంచిపెట్టడానికి ముద్రింపబడిన బౌద్ధ సారస్వతపు శాంపిల్ పుస్తకమిది. ఇందులోనినాగార్జునాచార్యుని 20 శ్లోకాలు, వాటితాత్పర్యములకన్న బుద్ధస్తవశ్లోకాలు, బౌద్ధగ్రంథాల వివరాలు, నాగార్జునబౌద్ధవిహార్ ప్రాస్పెక్టస్ ముఖ్యంగానుపిస్తున్నాయి. బౌద్ధ వాఙ్మయప్రచురణ ఆయుర్వేదమంత్ర తంత్రశాస్త్ర పరిశోధనాయ స్థాపన, ఔషధ నిర్మాణసంస్థ ఏర్పాటు, బౌద్ధవిద్యాపీఠ నిర్మాణము మున్నగు యీ ఆశయాలన్నీకల శ్రీ నాగార్జునబౌద్ధ విహార్ ఆశయ పరిపూర్తికి చేయవలసిన కృషి గురుతరమైనది. మున్నుండు యీ ప్రకాశకుల పుస్తకాలను హైద్రాబాద్, బెంగుళూరు, బొంబాయి, ఖాట్మండు, దర్భాంగా, నరసరావుపేటల్లోని నాగార్జున బౌద్ధ విహార శాఖాలయాలనుండి పొందవచ్చుననికూడా వివరింపబడింది-

ధూపదీపాలు:

కథలు. పిల్లలమర్రి వేంకట హనుమంతరావుగారి రచన. కారదాపీఠ ప్రచురణము. వెల రూ॥ పాయి.

ఇవి శ్రీ హనుమంతరావు గారి తొలి రచనలు. ఈ నాడు సారస్వత ప్రవంతి పదనగతినిచెంది ముఖ్యముగా కథామధుర మాతున్నది. ఒక వేళ సాహిత్య చరిత్రకారులు ప్రస్తుతయుగాన్ని కథాయుగమని పేర్కొన్నా అతిశయోక్తి ఉండదు. కథాకథన పద్ధతుల్లో బలమైన విశిష్టరీతులను శైలులను ప్రయోగిస్తున్న నేటి కాలంలో యీ ప్రాచీన కథలు విషయపుష్టి కలిగి నప్పటికీ టెక్నిక్‌లాంటి వ్యాపార రుచిలేనిదిగా కనిపిస్తాయి. భక్తరఘునాథుడనే ఆధ్యాత్మిక గాథనుండి అఖిలాంధ్ర పచ్చళ్ళ మహానభ అనే వ్యంగ్య రచనవరకూ మధ్య ఆర్థిక వ్యవహారాలూ ప్రేమ వ్యవహారాలూ చవియాడుతూ మొత్తం 12 రచనలను రచయిత ఇందు పొందుపరిచారు.

సాహిత్యసమీక్ష:-

సాహిత్యవ్యాసాలు. పిల్లలమర్రి వేంకట హనుమంతరావుగారి రచన. కారదాపీఠ గ్రంథమాలికా పుష్పం. వెల రూ॥ పాయి ముప్పావలా.

సమాదరణీయమైన సాహిత్యము సార్వజనీనం. సార్వకాలికంగా పరిఢవిల్లాలని రచయిత ఈ వ్యాసాల్లో కూలంకషంగా చర్చించారు. సాహిత్య, సారస్వత, వాఙ్మయపదాల భావభేదాలను విపులంగా వివరించినవ్యాసం సాహిత్యనిర్వచనమనునది సాహిత్యచిత్రణమన్న వ్యాసంలో సత్యంశివం సుందరమైనసాహిత్యము శిల్పపుష్టికలిగి ఉండాలని రచయిత తెలిపారు. శిశ్రమంకన్న నరసమూ ప్రసన్నమూఐన సాహిత్యాన్ని ఆస్వాదించడానికి సహృదయత్వము ముఖ్యమైన యోగ్యతగా సాహిత్యామృతమను వ్యాసంలో వివరించారు. కవిత్వము- ప్రచార ప్రబోధములుఅన్న వ్యాసమందు కవి ఆదర్శనాయకుడనీ ప్రచార వాఙ్మయమునకు సాహిత్య స్థాయిలేదనీ రచయిత పొందుపరచారు. నిత్యచేతనమైన కవితాభావం ఏఉద్యమాన్ని ఆశ్రయించినప్పటికీ మానవజాతి సత్తమమార్గంలో నడిపించాలన్న ఏకైకసూత్రాన్ని ఆధారపరచుకొన్నదేనని భావచైతన్యాన్ని గురించివ్రాస్తూ పేర్కొన్నారు. సామాజిక వ్యత్యాసాలజోలికిపోక జాతీయతను సాహిత్యంపోషించి సకలమానవ సంస్కృతికి పాటుపడాలనికూడా జాతీయతనుగూర్చిన వ్యాసంలో తెలిపారు. సాహిత్యములోని ఆదర్శతత్వాన్ని గురించి, కృంగాణాన్నిగురించి మరోరెండు వ్యాసాల్లో రచయిత సోదాహరణంగా చర్చించారు.

సాహిత్య లక్ష్యలక్షణాలను తెలిసికగ అధ్యయనం చేయదానికి అనువైన యీపుస్తకం సాహిత్యప్రియులైన విద్యార్థులకే ఎంతో లాభకారి. ఇందులోని వ్యాసాలన్నీ సాహిత్యశాస్త్రమిక శాస్త్రాలు.

పైరెండు పుస్తకాలకూ రచయిత పేర కారదాపీఠం, పట్టాభిపురం, గుంటూరు 2 చిరునామాకు వ్రాయాలి.

యోగ వ్యాయామ విద్య:

రచయిత: నల్లగొండ రామచంద్రరావుగారు. ప్రకాశకులు: డాక్టర్ మోటూరి సత్యనారాయణ, హెూమియో ప్రకృతి వైద్యనిపుణులు 'ఏలూరు' వెల 3 రూపాయిలు.

ఆరోగ్యమే మహాభాగ్యమన్న మాట అందరకూ తెలుసు రోగులకు చికిత్సకన్న రోగనిరోధమే అవసరం. యువతీ యువకులు సత్ప్రవర్తనభక్తి భావనలతో శీలస్ఫూర్తితో జీవితాన్ని గడిపితే ఆరోగ్యమతి ఉండదనీ అందుకువలసిన సూచనలు పలువిధాల యీపుస్తకంలో చరచయిత వివరించారు. యోగావ్యాయామ విధానాలు సచిత్రంగా వివరింపబడ్డాయి. ప్రొ॥ యతిరాజ శ్రీనివాసులు, ఆంధ్ర వాల్మీకి వాసిలకొలను సుబ్బారావు గార్లవద్ద యోగవ్యాయామ శిక్షణ పొందిన శ్రీనల్లగొండ రామచంద్రరావుగారుయోగవ్యాయామవిద్యజీవి కావసరమని పాఠకులను యీపుస్తకం ద్వారా నమ్మించగలరు. వ్యాయామ కళాభ్యాసకులకు ఉపయోగకారి కాగల యీనద్రంథాన్ని రచయిత పేర నత్యనారాయణపురం, విజయవాడ-2 చిరునామాకు వ్రాసిగాని, ప్రకాశకులకు వ్రాసిగాని పొందవచ్చును. ప్రతులు గోలకొండపత్రిక మేనేజరు, బషీర్‌బాగ్, హైద్రాబాదుకు వ్రాసికూడా తెప్పించుకోవచ్చును.

బి.ఎం.ఎస్. వార్షిక సంచిక:

హనుమకొండ లక్ష్మీబజారులోని ప్రభుత్వ మాధ్యమిక పాఠశాల సంచికఇది. కథలు, చారిత్రక వ్యాసాలు, హాస్యరచనలు, కవిత, సామాజిక విషయాలూ మున్నగు అనేక రచనలతో దక్కని ముద్రణతో కనువిందుగా చదువు సొంపుగా తీయబడిన యీసంచికను స్వీకరిస్తూ ఇతోధికాభివృద్ధి పొంది విద్యార్థులకు ప్రోత్సాహజనకంగా వ్యవహరింపబడాలని ఆశిస్తున్నాము. తెలంగాణంలోని విద్యాసంస్థల పత్రికలు యింత ముచ్చటగా దక్కని విషయాలతో వెల్వడడం అభినందనీయం. మిగిలిన విద్యాసంస్థలకీ పత్రిక ఒజ్జబంతి కాగలదు. వ్యాసాలలో మరింత ఉత్తమస్థాయినిసాధిస్తే మరింత మంచిది

# గ్రామ వార్తలు

## ప్రమాణపత్ర వితరణోత్సవము

నిజామాబాదు, జూలై 14

హైదరాబాద్ హిందీ ప్రచార సభా ద్వారా గత ఫిబ్రవరి 1956లో జరుపబడిన సంపూర్ణ పరీక్షలలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు 15-7-56 న స్థానిక ఉన్నత పాఠశాల ప్రాంగణములో శ్రీయుత సి. ఎల్- రెడ్డి తహసీల్ దార్ గారి అధ్యక్షతలో ప్రమాణ పత్రములను పంచిపెట్ట బడినవి. ప్రమాణపత్ర వితరణోత్సవ సంరంభములో హిందీ భాష వ్యాప్తికై మరియు దానిని లోకప్రియము చేయుటకై శ్రీయుత అబ్దుల్ అజీజ్ ఉపాధ్యాయుల గారు మరియు శ్రీయుత బి. శ్రీనివాసాచార్ గారు ఉన్నత విద్యా శాఖాధికారి శ్రీ భూమ్ రాజ్ ఉపాధ్యాయులుగారును ఉపన్యసించిరి. అటు పిమ్మట స్థానీయ శ్రీ హిందీ వ్యవస్థాపకుల గారును హిందీ కేంద్ర కార్యక్రమ నివేదిక చదివి వినిపించిరి. ధన్యవాదములతో సభ ముగిసినది.

## షుగర్ నగర్ కార్మిక నాయకులపై కేసులు

నిజామాబాద్, జూలై 15

శ్రీయుతులు ఎస్-బి-గిరి, కె. ఆర్. ఆదియ్యగారలతోనూ ఆరుగురు షుగర్ నగర్ ముద్దా 5 వ కార్మికులపై బోధన్ పోలీసు హేజి స్ట్రేట్ ముందు కేసు పెట్టారు- వీరు పాండుపాలంవద్ద చేసిన ప్రసంగాలు అభ్యంతరకరంగా ఉన్నవని పోలీసు వారి ఆరోపణ అయిఉన్నది.

... ..

## సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

హైదరాబాద్, జూలై 15

1956 జూన్ 30వ తేదీతో అంతమైన అర్థసంవత్సరంలో పై బ్యాంకు ఆర్జించిన నికరలాభము పూర్వము రు. 1840318-8-6 కు కలుపుకొనగా రు. 6275514-4-10. దీనిని డైరెక్టర్లు ఈవిధముగా పంచుటకు నిర్ణయించారు.

శాశ్వతిక డివిడెంట్‌గా ఈ అర్థసంవత్సరమునకై షేరుకు 1-8-0 చొప్పున పన్నిండు శాతమును చెల్లించుటకుగాను రు. 158755-0-0 ముందు అర్థసంవత్సరమునకై ఉంచబడిన మొత్తం రు. 4362250-4-0.

## హాలీవుడ్ సినీతార శ్రీమతి బర్గెమ్యాన్ విడాకులవార్త నిరాధారం

లండన్, జూలై 14

సినీతార శ్రీమతి ఇన్‌గ్రిడ్ బర్గ్‌మ్యాన్ నేడు ఇక్కడ పత్రికా విలేఖరులతో సంభాషిస్తూ తన రెండవ భర్తకు విడాకులిచ్చే అనుమానం నిరాధారమైనదని ప్రకటించింది.

ఇక్కడి పత్రికలు కొన్ని శ్రీమతి బర్గ్‌మ్యాన్ తన రెండవ భర్తకు విడాకులీయ సంకల్పించినదని ప్రచురించినవి. అట్టి వదంతిని ఖండించే అంటూ శ్రీమతి బర్గ్‌మ్యాన్ పైవిధంగా వ్యక్తపరచవలసివచ్చిందని తెలియజేసింది.

## నల్లగొండ తాలూకా ఉపాధ్యాయుల సభ

నల్లగొండ, జూలై 15

నల్లగొండ తాలూకా ఉపాధ్యాయుల సంఘ మహాసభ ఈనెల 21వ తేదీన నల్లగొండలో జరుగగలదు. ఇందు ఉపాధ్యాయులకు సంబంధించిన వివిధ సమస్యలు చర్చింపబడుతవి. ముఖ్యంగా శిక్షణపొందు ఉపాధ్యాయులకు కరువుభత్యము అపు చేయుట ఉపాధ్యాయులు ఉన్నతి విద్యాపరీక్షలలో కూర్చుండునియమై తమస్థాన విద్యాశాఖ నిర్బంధము ప్రవేశపెట్టుకూ చేసిన సర్క్యులర్ ఇందు చర్చింపబడుతవి.

## భూమి పంపిణీ

జనగాము, జూలై 18

జూలై 5వ తేదిన కేంద్ర భూదాన సమితి కన్వీనర్ శ్రీ కేశవరావు గారు ప్రభృతులు శ్రీ కోదండ రామ రెడ్డిగారు జనగాములో దానము లభించిన భూములు పంపిణీ మరియు భూదాన సేకరణకై ఇచ్చటికి విచ్చేసిరి. తహసీలు కార్యాలయములో జరిగిన సమావేశములో తహసీలు దారుగారు తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు యస్. యెతిరాజారావు గారు పాల్గొన్నారు. 23-7-56వ తేదీ నుండి 30-7-56 వరకు జనగాము తాలూకాలోని అన్ని గ్రామాలలో పర్యటించి భూములు పంపిణీ మరియు సేకరణకొరకు హరిజన వారీగా ముగ్గురు సభ్యులతోకూడి ఒక కమిటీ ఏర్పాటు చేయనైనది. హరిజనులలో పని చేయు సభ్యులు ఆ హరిజన గిడ్డాన్ల సహాయముతో ఈ కార్యక్రమము పూర్తి చేయుటకు నిర్ణయించనైనది. ఇదే సందర్భములో శ్రీ కేశవరావు గారు తాలూకా భూదాన సమితి సభ్యులుగా ఈ దిగువ వారిని నామినేట్ చేసిరి.

శ్రీయుతులు యస్. యెతిరాజారావు, జి. జి యాదగిరి రావు, సి. చెన్నకృష్ణారెడ్డి. యం. మధుసూధన రావుగార్లు తాలూకా సమితి సభ్యులు తాలూకాలో జరుగు కార్యక్రమమును పర్యవేక్షించుటకై కోరబడినది. తహసీలుదారు శ్రీ సురేందర్ నాథ్ గారు తమ సంపూర్ణ సహకారముతో ఈ కార్యక్రమము దిగ్విజయముగా పూర్తి చేయుటకై తెల్పిరి.

## భారత్ సేవక్ సమాజ్ ఆధ్వర్యంలో రోడ్డు నిర్మాణం

రాయచూర్, జూలై 15

గంగావతి ప్రజలు ముఖ్యంగా బండ్లు తదితర శకటముల యజమానులు పడుచున్న ఇబ్బందుల నివారించుటకై ఇక్కడి భారత సేవక సమాజ్ లారీ మరియు బండ్ల యజమానుల సహకారముతో దుర్గమ్మ నాలావద్ద రోడ్డును నిర్మించారు. ఈ రోడ్డు నిర్మాణంలో ప్రజలుకూడా తోడ్పడినారు. ఈ రోడ్డు నిర్మాణానికై చేయబడినవసియోగ్య అంచనా కట్టిన వేయి రూపాయలు కాగలదు.

## విద్యామంత్రి శ్రీ గోపాల్ రావు ఎక్బోటే పోటి సాయంత్రం

ఆరు గంటలకు చౌక్ కా సార్ పట్టాలోని రాజస్థాన్ హిందీ విద్యాలయ మాధ్యమిక పాఠశాలకు ప్రారంభోత్సవం చేయగలరు.

## దొంగవస్తువులు దొరవలె అమ్మి పట్టుబడ్డ వైనం

హయిద్రాబాద్, జూలై 15

స్థానిక వర్తకుడు శ్రీ ఎం. యస్. ఖాదర్ దుకాణంలో ఒక దొంగ చొరబడి ఒక మూలకు ఒదిగి ఉండి దుకాణం మూసి యజమాను డు గృహానుముఖుడైనాక ఆ దొంగ ఆదుకాణపు ఆవరణలోనే లభించిన ఒక దొంగతాళం చెవితో తాళం తీసి కొట్టులోనుండి సుమారు రు. 500/- ఖరీదగు వస్తుసామగ్రిని దొంగిలించి, అదేరాత్రి అమ్ముడానికి ప్రయత్నించి పోలీసులచేత చిక్కుపడ్డాడని తెలిసింది. దొంగతనం జరిగిన రాత్రి శ్రీ ఖాదర్ దుకాణ ప్రాంగణంలో శ్రీ రాజన్న అనబడువ్యక్తి దాగి ఈవనికి సంకల్పించాడని ఉస్మానియా యూనివర్సిటీ ప్రాంత సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ ప్రకాశ్‌సింగ్ తెలుపుతున్నారు. శ్రీ సింగ్ ఇంకనూ కేసు విషయంలో పరిశోధన చేస్తున్నారు.

## సినీతార శ్రీమతి మ్యార్లిన్ మండ్రోకు ఘనస్వాగతం

లండన్, జూలై 14

నేడు శ్రీమతి మ్యార్లిన్ మన్‌రూ అవిడ భర్త శ్రీ ఆర్థర్ మిల్లర్ విమానంమీద ఇక్కడికి వచ్చారు. శ్రీమతి మ్యార్లిన్ త్వరలోనే ఇంగ్లీషు ప్రసిద్ధ నటుడు శ్రీ లారెన్స్ ఒలివర్‌తో ఒక సినిమాలో నటించవున్నది.

శ్రీమతి మ్యార్లిన్‌ను సందర్శించడానికి సుమారు 100 ఫొటోగ్రాఫర్లు 50 పత్రికా ప్రతినిధులు, కొన్ని స్క్వాడ్లు పోలీసు దళం భద్రత కొరకు హాజరయ్యారు. కొన్ని వేల జనం శ్రీమతిని దర్శనభాగ్యాన్ని పొందడానికి విమానాశ్రయంలో హాజరయ్యారు.

శ్రీమతి మ్యార్లిన్ జెర్సీ వస్త్రాలను ధరించి హ్యాట్ లేకుండా ముందపు రంగద్దాలను ధరించి ముందు హాన వదనార విందంతో దర్శకులను అమందానందంలో డోలాయమానులుగా చేసింది. ఆమె గౌరవార్థం ఎందరో రసికులు పుష్పగుచ్ఛాలను సమర్పించారు. ఆవిడ భర్త అప్పుడే కన్నట్లు ఆఫీసు పిలుపున అదరించడానికి వెళ్ళారు.

## శ్రీ ఐసెన్‌హోవర్‌తో పాటు శ్రీ నిక్సన్ రానున్న ఎన్నికల్లో పాల్గొంటారు

గెట్టిస్‌బర్గు, జూలై 15

అమెరికా ఉపాధ్యక్షుడు శ్రీ రిచర్డ్ నిక్సన్ పత్రికా విలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ, నూతన అధికార వర్గం తన కేమీ సభ్యత్వం లేదని చెబుతూ, అధికార వర్గం మరియు రిపబ్లికన్ పార్టీ ఒకటే తనను ఆ బాధ్యత స్వీకరించమని కోరితే తనకది గౌరవ ప్రదమని విషయంగా భావిస్తానని ఉద్ఘాటించారు-

నిన్న శ్రీ నిక్సన్ అధ్యక్షుడు, శ్రీ ఐసెన్‌హోవర్‌తో సంభాషణానంతరం పత్రికా విలేఖరులతో పై విషయాన్ని ప్రస్తావించారు.

శ్రీ నిక్సన్ రెండవ సారి శ్రీ ఐసెన్‌హోవర్‌తోనూ రానున్న ఎన్నికలలో పోటీ! యుటకు సన్నాహాలు చేస్తున్నాడు- శ్రీ ఐసెన్‌హోవర్ శ్రీ నిక్సన్‌కు తన అనుయాయి బృందంలో చేర్చుకోవడానికి అంగీకారాన్ని తెలియజేశాడని అధికార వర్గాల ఊహ.

## మాస్కోలో ఫ్రెంచ్ దౌత్య భవనంలో విందు

మాస్కో, జూలై 15

ఇక్కడి ఫ్రెంచి దౌత్యభవనంలో "బాస్టిల్‌డే" ఉత్సవం జరుపబడింది. ఉత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని ఫ్రెంచి దౌత్య ప్రతినిధి శ్రీ మ్యారిస్ డిడీ ఒక విందు గావించి సోవియట్ అధినేతలను ఆహ్వానించారు- విందులో సుమారు 6 వందల అధిపతులు హాజరైనారు-

విందు సందర్భంలో సోవియట్ ప్రధాని శ్రీ నికోలాయ్ బుల్గానిన్ ప్రసంగిస్తూ ఇటి శుభదినపు సందర్భములో మేము ఫ్రెంచి ప్రజలకు శుభాకాంక్షలు అర్పించుటకు ఆనందిస్తున్నాము-" అని ప్రకటించారు-

జులై 22 వ తేదీన మహబూబ్‌నగర్ జిల్లా గౌడ మహాసభకు రెవిన్యూ ఉపమంత్రి పి. జానకి రాంతరావుగారు పారితోషికము చేస్తారు- ఈ మహాసభకు జిల్లా సంఘ అధ్యక్షులు ఎన్.వి. రామన్న అధ్యక్షత వహిస్తారు.

# చంబల్ లోయలో వ్యాపించిన మన పురాతన సంస్కృతి

మధ్య భారతంలోఉన్న చంబల్ లోయలో నద్దాపడ్డ భూమినిత్యవ్వగా త్రవ్వి. పూ. చేయి సంవత్సరాలనాటి కట్టడాల శిథిలాలు, రంగులు వేసిన అనేక రకాల మృన్మయ పాత్రలూ బైట పడ్డాయి. నిత్య కళ్యాణం పచ్చ తోరణంగా ఉచ్చదశ వసుధవిలసిన ఒక నగరం, ఆ నగరం చుట్టూ ఒక కోట ఇక్కడ ఉండి ఉన్నట్లు కొన్ని నిదర్శనాలవల్ల తెలుస్తున్నది.

ఇటు మధ్య భారత దేశంలోనూ, అటు పశ్చిమ భారతావనిలోనూ సామాన్యతపురాతన నాగరికత ఒకటి సుదూర పరిణామమై కొంత కాలం యేలబడి సాగింపబడనే ఊహలో దానికి కాళ్ళాగాలు అన్వేషించడానికని ఇండియా ప్రభుత్వ పురావస్తు శాఖవారు యిటీవల యిక్కడ త్రవ్వకాలు సాగించారు.

సింధు లోయ నాగరకత కూ పూర్వీకమైన కాలపు గంగా నదీలోయ నాగరకతకూ మధ్యస్థంగా ఉండి వాటిని అన్యోన్యం అనుసంధానపరచే మరో నాగరకత చిహ్నాలు నద్దాలో కనపించే సావకాశం ఉంది.

ఈ ప్రాంతంలో లోగడ సాగించిన త్రవ్వకాలవల్ల, యీ పురాతన సంస్కృతి ప్రవర్తకులు వివిక్త ప్రత్యేక రకం వర్ణ మృన్మయ పాత్రలనుపయోగించేవారనితెల్లడిఅయింది. రాళ్ళతోనూ, రాగితోనూ రకరకాల పరికరాలు తయారు చేసుకొనేవారు. బహుశా ఆనాటికి బారికి ఇనుము అంటే ఏమిటో తెలిసి ఉండదు. ఆనాటి యీ సంస్కృతి నేడుమాల్వా అనబడే ప్రాంతానికీ, దక్షిణాదిన ఉన్న ఇరుగు పొరుగు ప్రాంతాలకు వ్యాపించింది. గోదావరీతీరవాసులనదిఅయిన ప్రవర ఒడ్డున ఉన్న జోర్వే నగరం యీ సంస్కృతి ముందలానికిదక్షిణపు సరిహద్దు. నివాసా (అహమ్మదాబాదు జిల్లా), నాసిక్, ప్రకాశ్ (పశ్చిమ ఖాందేశ్), త్రిపురీ (జబల్పూర్)లు ఈ ముందలవు అంచులు.

గోదావరి, తపతి, నర్మద, చంబల్ నదుల వెంట జనావాసాలు అకాలంలో నిర్మించబడ్డాయి.

చంబల్‌నది పిడ్డునఉన్న నద్దా ఆనాటి సంస్కృతికి సముజ్వలమైన చిహ్నంగా భావించింది. చిరకాలం బహుర్వర్య సౌభాగ్యాలు అనుభవించింది.

జనం పుట్టిలోను, పుట్టి యిటుకలతోనూ నిర్మించిన ఇళ్ళలో నివసించేవారు- చిన్నరకం రాతి పరికరాలను ఉపయోగించేవారు. కాని ఇక్కడ కన్పించిన మాంగృహాల శిథిలావశేషాల వంటివి యే సంస్కృతి మందలంలోని మరే ప్రాంతంలోనూ ఇంతవరకు కన్పించలేదు. నద్దాలో దొరికిన వర్ణమృణ్మయ పాత్రలూ, విశాలమైన భవనాల శిథిలాలు ఆనాటి ప్రజల బహుర్వర్య సౌభాగ్యాలను చాటుతాయి. కాని శత్రువులు దండయాత్ర చేస్తారేమోననే భయం నిరంతరం వారిని పట్టి పీడిస్తూ ఉండేదని కొన్ని నిదర్శనాలవల్ల విశదమైంది. తత్ఫలితంగా ఒక చోట అరుణకూడా బైట పడింది. సింధు లోయ నాగరకతకూ యీ నాగరకతకూ కొంత సన్నిహిత సంబంధంఉన్నట్టు కన్పిస్తుంది. సింధు లోయ సంస్కృతి సోకిన ప్రాంతాలలోకూడా యీరకమైన ప్రాకార పరివేష్టితమైన పురాతనమే ఉండేది.

నద్దా తవ్వకాలకు చాలా పొగిస్తుంది ఉంది. ఇటు గంగా నదీ లోయ సంస్కృతికీ, అటు సింధు లోయ సంస్కృతికీ మధ్య యీ సంస్కృతిని సంధాతగా నిరూపించే నిదర్శనాలు యిక్కడ దొరకవచ్చును. సింధు లోయ నాగరకత దక్షిణాపథ సౌరాష్ట్ర పరకు వ్యాపించిన విషయం విదితమే.

ఈ ప్రాంతంలో యింకా తవ్వకాలు సాగిస్తే అమూల్యమైన సాక్ష్యం ఎంతో లభించవచ్చునని విశ్వసింపబడుతున్నది.

## పాక్ అధ్యక్షుడు సతీ సమేతంగా టర్కీ ప్రయాణం

కరాచీ, జూలై 15

పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ ఇస్కందర్ మిర్జా సతీ సమేతుడై నేడు ఉదయం టర్కీకి విమానంలో వెళ్ళారు. వీరు 15 రోజులు పాటు టర్కీలో నివసిస్తారు- బేగం సహీద్ మిర్జా ఒక్కగంటసేపు టెహరాన్‌లో ఆగుతుందని ఇక్కడికి వచ్చిన వార్తలు ధృవపరుస్తున్నవి-

# లేఖిపాళి

## హైదరాబాద్ టుడేలో కుందేటివాదం

ఆర్యా!

గతమాసంలో ఇదే శీర్షికక్రింద "హైదరాబాదుటుడే"అను ప్రభుత్వ సమాచార శాఖనుండి వెలువడు అధికార మాసపత్రికలో అభిప్రాయ భేదాలుగల రాష్ట్ర రాజకీయాభిప్రాయాలను ప్రకటించి పక్షపాత మనస్తత్వాన్ని రుజువుచేసుకొను అధికారుల చేతుల్లోపడడం శోచనీయమైన విషయమని ప్రకటింపబడింది. అయినను హైదరాబాదుటుడే పత్రిక ప్రచురణ నిర్వాహకులు దానిచే మాత్రం పట్టించుకున్నట్టు తోచదు. గతమాసపు పత్రికలలోవలెనే ఈ మానవు (జూన్) పత్రికలోగల హైద్రాబాద్‌డైరీలో రాష్ట్ర యం.పి. శ్రీ రామానందతీర్థగారు ప్రత్యేక ప్రదేశ్ కాంగ్రెసు అస్తిత్వం విషయంలో తెలుపరించిన అభిప్రాయాలు ప్రకటితమైనవి- భేదాభిప్రాయాలుగల రాజకీయాభిప్రాయాలను ప్రకటించుకొనుటకుహైద్రాబాదుటుడే అనుకూలమైన పత్రిక కాదని అధికారులకు తెలియదా? లేక తాము తమ అభిమానపర్గాన్ని బలపరచడమే ప్రధానంగా భావిస్తున్నారా?

"హైద్రాబాదుటుడే" లాంటి ప్రభుత్వపత్రిక ఇలాంటి సంకుచిత రాజకీయాలకు ప్రచారసాధనంగా వినియోగింప బడడం సహింపరాని విషయం. సమాచారశాఖా డైరెక్టరు పైవిషయాల ప్రస్తావన తిరిగి సంభవించకుండా కట్టుదిట్టంచేస్తారనిమేము ఆశిస్తున్నాము. ఇట్లు

ముద్దసాని రాంరెడ్డి
నారాయణ్‌గూడ

15-7-56

## ఖమంజిల్లా విద్యాశాఖ

ఆర్యా!

13-7-56నాటిమాపత్రికలోఖమ్మం జిల్లా కాంగ్రెసుకమిటీ కార్యదర్శి గారైన శ్రీ సి-ఎ. శర్మగారు ఖమ్మం జిల్లా విద్యాశాఖాధికారిపై ఆరోపణలు అసత్యమైనవి- అని ప్రకటించిన అభిప్రాయాలు ప్రకటితమైనవి- భేదాభిప్రాయాలుగల రాజకీయాభిప్రాయాలను ప్రకటించుకొనుటకుహైద్రాబాదుటుడే అనుకూలమైన పత్రిక కాదని అధికారులకు తెలియదా? లేక తాము తమ అభిమానపర్గాన్ని బలపరచడమే ప్రధానంగా భావిస్తున్నారా?

"హైద్రాబాదుటుడే" లాంటి ప్రభుత్వపత్రిక ఇలాంటి సంకుచిత రాజకీయాలకు ప్రచారసాధనంగా వినియోగింప బడడం సహింపరాని విషయం. సమాచారశాఖా డైరెక్టరు పైవిషయాల ప్రస్తావన తిరిగి సంభవించకుండా కట్టుదిట్టంచేస్తారనిమేము ఆశిస్తున్నాము. ఇట్లు

ముద్దసాని రాంరెడ్డి
నారాయణ్‌గూడ

15-7-56

## భిన్నపథాలు

రచన:- 'చౌదూరి'

మరణ మందు మరల నీవు
ధరణిలో జనించి కర్మ
భరము దీర్చ కొందు వంచు
పైదికు దిటు పెల్వు చుండె

మరల తిరిగి రాని రావు
నరయ నా 'భయా మతందు
నరుని తీర్పు జరుగు' నంచు
తురుక గురువు పెల్వ చుండె

నేను పాపి నంచు బలికి
నీర మందు మునిగి యేను
భక్తుడైన స్వర్గ మంచు
పొదిరి పచి యించు చుండె

వాడు నీవు వేరు వేరు
నాడు నేడు గూడ నంచె
మరల మరల వాడు మంచు
మధ్వ స్వామి బలుకు చుండె

ఈశ బ్రహ్మ మీవె తత్వ
మివె తత్వి మళి యటంచు
జగతి వాడు పిలవ యుంచు
స్మార్త స్వామి బలుకుచుండె

అదియు నిజము ఇదియు నిజము
ఆత్మయు పరమాత్మ వేరు
నాళమునకె తత్వి మళిన
నరగ వైష్ణ వుండు బలుకు.

వాడు లేదు వీడు లేదు
చూడ బోవ మాయ మాయమె
జగ మటంచు తత్వ వేత్త
జాగృతుడై బలుకుచుండె

ఆత్మయు పరమాత్మ లేదు
అవనియు నిజమ్ము నీవు
సంఘ సేవ జేయు మంచు
జగత నాస్తి కుండు బలుకు

విధికి వాని నీడు నరుడు
ముదిత తో సుఖించు త్వరగ
కళలము దిగ ప్రుంగు నించు
కరుణ తోడ ఉపదు జెప్పు

ఒకని నిజము ఒకడు జెరుపు
జగతి లోన శాశ్వత నిజ
మెవ డెరుంగు దాని పైన
యెవడు నడచె యెవని శరుక.

## ఆగస్టు 15, పూర్తి సెలవు దినంగా పరిగణింప బడాలి

న్యూఢిల్లీ, జూలై 15

గత స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో ఎలిగి రానున్న ఆగస్టు 15వ తేదీన అన్ని పరిశ్రమల కార్మికులకు సెలవుదినంగా పరిగణింపబడగలందుకు కేంద్ర ప్రభుత్వం హామీ కాధవులకు అధికారికంగా తెలియజేసింది.

స్వాతంత్ర్యదినంలాంటి పర్వదినోత్సవ సందర్భంలో దేశంలోగలఅన్ని సంస్థల్లో పనిచేయు కార్మికవర్గానికి సెలవుదినమును ప్రసాదించడం ఎంతో అవసరమని కేంద్ర ప్రభుత్వం అభిప్రాయము. ఆగస్టు 15 నాడు సెలవు దినంగా పరిగణించాలి గాని బదిలీ సెలవుదినంగా గణించడం భావ్యం కాదని కేంద్రప్రభుత్వ అభిమతము.

## నక్షత్ర గణితశాల కూలుటవల్ల పలువురికి గాయాలు

టోకియో, జూలై 15

ఇక్కడ దిన్న కొండపై గల నక్షత్ర గణిత శాల పడిపోవుట వల్ల 31 మంది గాయపడ్డారు. అందు ఐదుగురికి తీవ్రంగా గాయాలు తగిలినవి. పుష్కరిణి ఉపరి భాగం చిలిపోవుటవల్ల పై సంఘటన సంభవించినది. ఈ గణితశాల 400 అడుగుల ఎత్తుపై నిర్మింప బడింది.

శ్రీ భిక్షం అను ఉపాధ్యాయునితో కాదిలాల విషయం అబద్ధమా? నాలుగు వందల యాభై తాదిలాలు, రెండు వందల యాభై కానాలు జరగడం అబద్ధమా? హెచ్-ఎస్-సి పరీక్షల విషయం అసత్యమా? ఏదీ అసత్యం? ఒక్కటినా అబద్ధమని చెప్పలేక గడుసుగా వాగ్చాతుర్యంతో లోకాన్ని మోసం చేయబోయారు. ఎందుకువచ్చిన ఈ కులాభిమానం శర్మగారూ? వృథా ప్రయాస పడ్డారు సూమ!

ఇంతకీ ఒక సంగతి శర్మగారే గనక వారి మాట నిలబెట్టు కోదల్చుకుంటే విద్యాశాఖపై అధికారులతో ఒక నిర్ణీత తేదీన విచారణ జరిపించండి నా ఆరోపణలు తప్పని ఋజువు చేయించండి ఒక వేళ నిజమైతే శర్మగారి విద్యాశాఖాధికారిచే రాజీనామా ఇప్పిస్తారా? నేనాలోచన పస్తాను. విచారణలో పాల్గొంటాను. నా ఆరోపణలు తప్పైతే నన్ను మోసం చేసినందుకు శిక్షపేయించండి ఇంతకీ మీ కళ్ళుమూసుకుపోయి ఉంటానుగా!

శర్మగారి లాంటివారు అందులో ఒక పవిత్రసంస్థ కార్యనిర్వాహక స్థానంలో ఉన్నవారు ఇట్లాఅనితిని అనుసర్థతని పెనకేసుకు రావడం ఎంత వరకూ సమంజసమో మీరే మీద చెయ్యివేసుకు ఆలోచించండి!

ఇట్లు
పర్చా సుధాకరరావు
14-7-56 నయాబజార్
ఖమ్మంమెట్టు

## స్థానిక పంజాబీ సభవారిచే శ్రావణమాసోత్సవసన్నాహాలు

హయిద్రాబాద్, జూలై 15

శ్రావణ మాసోత్సవం స్థానిక పంజాబీనభక్తి శాలీబండాలోగల మహారాజా బహద్దర్ గారి దేవిడీలో జూలై 29 తేదీన ఉదయం 11-30 గంటలకు జరుపబడగలదని ఇక్కడికి అధికారికంగా తెలియవచ్చింది. భోజనానంతరం విచిత్ర వేషధారణ, నాటకాది విశేష కార్యక్రమములు జరుపబడగలవు.

అనాథిందుటికట్టు 'భీష్మస్తోత్రు'లో లభించగలవని సభ కార్యదర్శి ప్రకటించారు.

## 1957 లో టోకియోలో పెన్ క్లబ్ సమావేశం

లండన్, జూలై 14

1957 సంవత్సరం అంతర్జాతీయ పెన్ క్లబ్బు కాంగ్రెస్ ప్రపంచ కవుల, రచయితల, నాటక కర్తల, వ్యాస కర్తల, సంపాదకుల, నవలా రచయితల అంతర్జాతీయ సంఘం టోకియోలో జరుగగలదని తెలుస్తోంది.

నిన్నటి పై తీర్మానం లండన్‌లో జరిగిన 28 వ పెన్ క్లబ్బు కాంగ్రెస్‌లో ఆమోదించబడింది.

# రేడియో

## హైద్రాబాద్

411.0 మీటర్లు (730 కిలోసై)

మంగళవారం, జూలై 17

ఉ॥ 6-50 సుప్రభాత్ (రి), 7-00 తె- వా, 7-15 కార్యక్రమ వివరణ ఓరుగంటి రామచల్లయ్య, నాదస్వరం కన్నులార- మోహన (త్రిరూపకం) భావట్ల కాంతయ్య నగుమోము-ఆభేరి (ఆది) త్యాగరాజు చేణు గానలోలున- కేదార గౌళ (రూపకం) త్యాగరాజు 7-45 క- వా, 8-00 ఆం- వా, 8-15 హిం- వా, 8-30 మాధవరావు పోత్ దార్ ఖయాల్ తోడి విలంబిత్ (ఏక్ తాళ్) 8-45 భజన్, గీత్ 9-00 ప్రసార సమాప్తి.

మ- 12-30 మిశ్రమాధురి (రి) 12-50 మ- వా, 1-00 ఫుజల్, తుమ్రీ (రి) 1-10 ప్రణయాంజలి (రి) 1-50 తె.వా: 2-00 ప్రసారసమాప్తి-

3-45 పాఠశాలల కార్యక్రమము (హిందీ, ఉర్దూ) 4-15 ప్రసార సమాప్తి.

సా॥5-30 యూనఫ్‌క్యు రేపీ:ఫుజల్ 5-40 స్థానిక ప్రకటనలు 5-45 హిందూస్థానీ సంగీతపాఠం 6-00 మరాటీలో కార్యక్రమము 6-30 గ్రామసీమ, వార్తలు, అభిప్రాయాలు, బజారుధరలు, వాతావరణము, జి. సోమసుందరం, గీతావళి, గ్రామసంచారిడైరీ: భూదానోద్యమ పురోగతి: గ్రామాలలో సాహితీ సమాగమాలు 7-00 తె. వా. 7.15 గ్రామసీమ జి. సోమసుందరం: గీతావళి, ఆరోగ్య విషయములపై శ్రోతల ఉత్తరాలకు జవాబులు 7-30 ప్రాదేశిక్ భాషాసోంకే గౌరవ్ గ్రంథ్ పంజాభారతము ప్రసంగం (హిందీ) సరసింగరావు మనవీ 7-45 ఆకాశవత్రమిలా శ్రోతలఉత్తరాలకు జవాబులు (హిందీ,ఉర్దూ) 7-50 యూనఫ్‌క్యు రేపీ:ఫుజల్ 8 00 శేషాచార్యులు: వీణ 8- 30 యస్.శోదాబాయ్: ఖయాల్ యమన్ విలంబిత్ (ఏక్ తాళ్) దృత్ తీన్ తాళ్) 9-00 అం- వా, 9-15 ఉ- వా, 9-30 శామా కార్ పాయర్ నాటిక (ఉర్దూ) అన్వారుమూజ్జామ్ 10-00 యస్.శోదాబాయ్: ఖయాల్ భాగేశ్రీ విలంబిత్ (ఏక్ తాళ్) దృత్ (తిన్ తాళ్) 10-30 ప్రసార సమాప్తి.

## హైద్రాబాద్‌లో యునెస్కో-కార్యకలాపాలకుసంబంధించిన ప్రదర్శన

హయిద్రాబాద్, జూలై

1956 నవంబర్‌లో ఢిల్లీలో జరిగే యునెస్కో 9 వ మహాసందర్భంలో ఈ అంతర్జాతీయ కార్యకలాపాల ప్రచారం చేయడానికు హైద్రాబాద్‌లో ఒక ప్రదర్శన ఏర్పాటు చేయ బడగలదు.


12 వ సంయుక్త వారం.
ఆంధ్ర ప్రదేశ్ అంతటా విజయవంతంగా నడుస్తోంది.
లక్ష్మీప్రాడక్షన్సు వారి
ఇలవేలుపు
(తెలుగు)
రాజేశ్వర్ రహత్ & కమల్
సికింద్రాబాద్. హైద్రాబాద్.
రాజరాజేశ్వరి వరంగల్.
(లాడ్జా లిక్.)



ప్రతి అడుగు
ఆరోగ్యం ఆనందంవైపు
నవనీత్
అన్నతనంలోనే ఆరోగ్యం మరియు అభివృద్ధి పునాదులు వేయబడుతుంది. మీ పిల్లల్ని ఋతువులందు సంభవించు రోగముల బారి నుండి ఆహారం రెమి నుండి తప్పించు కొనండి.
మీ పిల్లల ఆరోగ్య కాపాడుకు
నవనీత్ హార్లిక్స్


Printed Published by N. Narotham Reddy M.A at the Golkonda Publications Ltd Hyderabad